Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 236 | ఆదివారం | ఏప్రిల్ 12, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 03 | Issue No : 236 | Sunday | 12 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## బిజెపి అధికారంలో పౌరసత్వ (సవరణ) చట్టం అమలు

**ప్రధాని నరేంద్ర మోదీ**

**పూర్వ బర్ధమాన్ :** ఈసారి ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్లో టిఎంసిని ఓడించి బిజెపి అధికారంలోకి రావాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దీనికితగ్గట్టుగాననే ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం కూడా సాగుతుంది. బిజెపి అధినాయకులైన ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు రంగంలోకి దిగి దీదీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం బెంగాల్‌లోని పూర్వ బర్ధమాన్ జిల్లాలో కత్వాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీపైనా, టిఎంసిపైనా తీవ్ర విమర్శలు చేశారు. 15 ఏళ్ల మమతా పాలనలో టిఎంసి ఎమ్మెల్యేలు, మంత్రులు చేసిన అవినీతిపై బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేస్తుందని మోడీ ప్రకటించారు. తన ర్యాలీలకు ఎక్కువమంది మహిళలు ఉత్సాహంగా వస్తున్నారు.

⏭ వివరాలు 2లో..




# ఏదీరా జర్నలిజం... ఎవడురా జర్నలిస్ట్..

## ఇదేనా జర్నలిజం.. ఇదేనా మ్యానరిజం

- ఎక్కడుందిరా భార్య చెల్లి కావడం... ‣ అలిని చెల్లిని చేసి పెళ్లి చెయ్యడం...
- రాయలసీమ ప్రజల రక్తం మరిగిపోదా... ‣ పౌరుషాల గడ్డ బిడ్డలతోనే గలాటన
- అడదంటే అంత అలుసేందుకు... ‣ ఏ ప్రాంతంలో ఉంది ఈ ఆచారం...
- వ్యక్తి పూజకోసం ఇంతలా దిగజారాలా.. ‣ ఇది అభిమానమా ..బలుపా
- రాతలకు కూతలకు హద్దులుండవా... ‣ హద్దులు దాటితే అధోగతి పాలు తప్పదు కదా...
- విమర్శ చెయ్...అది సద్విమర్శ అయ్యి ఉండాలి.. ‣ జగన్ పాలసి పై ప్రజలను ఉత్తేజ పరుచు..
- ప్రజల్లో తప్పుగా చూపించు వారిని మెప్పించు.. ‣ చెల్లి, భార్య బంధాన్ని అవహేళన చేస్తుంటే...
- చెలరేగి పోదా ఈ చెండాలం పై చెల్లి ,భార్యలు.. ‣ ఇది సంస్కరమా....లేక అహంకారమా...
- ఎవడు నేర్పాడు ఈ వెధవ జర్నలిజం.. ‣ ఓ మాత్ర మూర్తి ఈ మదమెక్కిన మాటలకు మనోవేదన చెందకు.. ‣ నాలుగో స్తంభమా నీవిక నవ్వుల పాలవ్వవే..

(రామమోహన్ రెడ్డి)

> జర్నలిజం అంటే నిత్యం జరుగుతున్న సంఘటనలు, వాస్తవాలు, మరియు ఆలోచనలను సేకరించి, ధృవీకరించి వార్తా రూపంలో ప్రజలకు అందించే ప్రక్రియ. ఇది ప్రజా ప్రయోజనాల కోసం సమాచారాన్ని పంచుతూ, ప్రజలను చైతన్యపర చడంలో మరియు ప్రజాస్వామ్యంలో నిజాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జర్నలిజం ప్రాథమిక సూత్రం సత్యాన్ని వెలికితీయడం మరియు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం.ప్రభుత్వం మరియు శక్తివంతమైన సంస్థల పనులను పర్యవేక్షిస్తూ, జవాబుదారీతనాన్ని పెంచే "వాచ్‌డాగ్" లాగా పనిచేయడం జర్నలిజం.

జర్నలిస్టులు నిష్పాక్షికత, సమతుల్యత మరియు నైతిక ప్రమాణాలను పాటించడాన్ని నైతికత అంటారు.కానీ నేడు అవన్నీ కూడా కుల, మత ప్రాతిపదికన తమ ఆధిపత్యాన్ని ప్రదర్శన కోసం రాజకీయ పార్టీలు అనే వేదిక ఏర్పాటు చేసుకుని ప్రజాసేవ అన్న పేరుతో ప్రజాస్వామ్య వ్యవస్థ ను భ్రష్టుపట్టిస్తున్న నేతల పాదాక్రాంత మయ్యిందని చెప్పాల్సిన దౌర్భాగ్య పరిస్థితి లో ఉంది. "పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు ఏనాడో పత్రికా విలువలపై క్షుణ్ణంగా వివరించారు.ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గ వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల.

2 పేజీలో..

## జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి సరైన సమాధానం ఇస్తుంది

**‣ ముఖ్యమంత్రి చంద్రబాబు**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ' జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి సరైన సమాధానం ఇస్తుంది ' అని సిఎం చంద్రబాబు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు తనను కలిసిన మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడుతూ .... రాజధాని అమరావతి సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్టు కాదని వైసిపి చేస్తున్న విమర్శలపై స్పందించారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి సరైన సమాధానం ఇస్తుందని, అమరావతి అభివృద్ధే జగన్ బ్యాచ్ కు పూర్తిస్థాయి కౌంటర్ ఇస్తుందని అన్నారు. అభివృద్ధి అనేది ఆగదు...

- మిగతా 2లో..



## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు 6 నెలలు జైలు శిక్ష

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖ : మాజీ మంత్రి, వైసిపి నేత గుడివాడ అమర్‌నాథ్ కు ఆరు నెలల జైలు శిక్షతోపాటు, రూ.5 వేలు జరిమానా విధిస్తూ రైల్వే కోర్టు తీర్పు ఇచ్చింది. విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ కేటాయించాలని కోరుతూ . 2016 ఏప్రిల్‌లో అమర్‌నాథ్ ఆందోళనలు నిర్వహించారు. స్థానిక జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అయితే ఆ సమయంలో అమర్నాథ్ ఆరోగ్యం క్షీణించడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు.

- మిగతా 2లో..

## మహారాష్ట్రలో భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై 4.7 తీవ్రత**



**ముంబయి :** మహారాష్ట్ర హింగోలి జిల్లా మరఠ్వాడా ప్రాంతంలో శనివారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4.7 తీవ్రత నమోదైంది. హింగోలి జిల్లాలో కొన్ని ప్రాంతాలతోపాటు, పొరుగున ఉన్న నాందేడ్, పర్భణి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు సంభవించాయని అధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టానికి సంబంధించిన సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై హింగోలి కలెక్టర్ రాహుల్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. 'పాంగ్రా షిండే గ్రామంలో కొన్ని ఇళ్లకు, కమ్యూనిటి హాల్స్‌కు భూప్రకంపనల వల్ల పగుళ్లు ఏర్పాడ్డాయి. నష్టాన్ని అంచనా వేయడానికి మా బృందాలు సంఘటనా స్థలానికి బయలుదేరాయి' అని అన్నారు.

2 పేజీలో..



## కామ్రేడ్స్ మీరు నా హృదయంలో ఉంటారు

**‣ టివికె పార్టీ విజయ్**

చెన్నై : త్వరలో తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కామ్రేడ్స్ మీరు నా హృదయంలో ఉంటారు అని తమిళగ వెట్రి కజగం (టివికె) గెలుపుకు తీవ్రంగా కృషి చేస్తున్న పార్టీ కార్యకర్తల నుద్దేశించి విజయ్ అన్నారు. ఈ మేరకు ఆయ న సామాజిక మాధ్యమం ఎక్స్‌లో శనివారం పోస్టు చేశారు. 'నా హృదయంలో నిలిచే కామ్రేడ్స్ అందరికీ శుభాకాంక్షలు. చరిత్రలో నిలిచిపోయే ఈ ప్రయాణంలో మీ వ్యక్తిగత సహకా రాలు అమూల్యమైనవి. మార్పుకు ప్రధాన శక్తి అయిన మనం, మన విజయ మార్గంలో సరిగ్గా పయనిస్తున్నాము. ఈ తరుణం లో ఎన్నికలరోజు వేగంగా సమీపిస్తున్న వేళ నేను మీకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను.

- మిగతా 2లో..



# సత్యదేవుని సన్నిధిలో సత్యం లోపించిందా..!

2 పేజీలో..

- పారిశుధ్యం ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందా...?
- కోట్లల్లో బిల్లులు .. క్షేత్రస్థాయిలో అపరిశుభ్రత!
- మౌనం వహిస్తున్న ఆలయ అధికారులు
- అపరిశుభ్రతో అస్తవ్యస్తమవుతోన్న భక్తులు
- ఉన్నతాధికారులు పరిశీలిస్తే ...
- సత్యదేవుని ఆలయంలో అన్ని బైట పడతాయేమో
- సత్యదేవా క్షమించయ్యా..



ప్రజా భూమి ప్రతినిధి ,అన్నవరం : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం రత్నగిరిపై పారిశుధ్య నిర్వహణ ప్రస్తుతం ఒక పెద్ద కుంభకోణంగా మారింది. భక్తుల కానుకల ద్వారా వచ్చే ఆదాయం, పారిశుధ్యం పేరుతో కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుధ్యం కోసం గతంలో కంటే రెట్టింపు ఖర్చు చేస్తున్నా, ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

ప్రజాభూమి
ఆదివారం, ఏప్రిల్ 12, 2026


# ఏదీరా జర్నలిజం..ఎవడురా జర్నలిస్ట్...

ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు.

"ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చునేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకాడు." అని నిష్కర్షగా వ్యక్తపరిచారు నార్ల. మరి నేడు మనము చూస్తున్న జర్నలిజం లో నార్ల వారుఎత్తిన చెప్పిన ప్రతి అంశం కూడా నిజం కాదని చెప్పే విజ్ఞులెవరైన ఉన్నారా అనే ఆలోచన ప్రజానీకం నుండి పుట్టుకవస్తోంది. "కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రీ,భోజ్యేషు మాతా, శయనేషు రంభా షట్కర్మ యుక్తా కుల ధర్మపత్నీ." ఇంటి పనులు చెయ్యడంలో దాసీ మనిషి లాగా, మంచి ఆలోచన ఇచ్చేటప్పుడు మంత్రి లాగా, అలంకరణ చేసుకున్నప్పుడు లక్ష్మీదేవి లాగా, భోజనం పెట్టేటప్పుడు తల్లి లాగా, పడకటింటిలో రంభ లాగా ఈ షట్కర్మ (ఆరు పనులు) లతో ఉండేది ధర్మపత్ని.వీరినే భార్య అంటారు.

అన్న చెల్లి అనుబంధం జన్మజన్మల సంబంధం. ఇది నిస్వార్థమైన ప్రేమ, రక్షణ, ఆప్యాయతలకు నిదర్శనం. తండ్రిలా ప్రేమను, తల్లిలా ఆలనాపాలనా చూసే అన్నయ్య, చెల్లికి కొండంత అండగా ఉంటాడు. చిన్న చెల్లెలిని కంటికి రెప్పలా కాపాడటం అన్న బాధ్యత, అన్న సుఖసంతోషాలను కోరుకోవడం చెల్లి ఆశయం.

మరి ఎక్కడ ఏ ప్రాంతంలో ,ఏ పురాణ ఇతి హసాలలో చెప్పబడిందో మరి ఆలి చెల్లి అయ్యినట్లు నిరూపించాల్సిన బాధ్యత ఆయా వ్యక్తులపై కచ్చితంగా ఉండి తీరుతుంది. ఏదయినా ఒక వ్యాఖ్యానం, వ్యాఖ్యలు చేశారంటే దానికి ఏదో ఒక ప్రామాణికం ఉండి ఉండకపోతే ఆ వ్యాఖ్యానం ఆ వ్యాఖ్యలు అర్ధరహితం అయ్యి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులకు దారీ తీయక తప్పదనేది జగమెరిగిన సత్యం.బలుపు అనేది కొంత కాలం పనిచేసిన వాపు మీద బలుపనేది తాత్కాలికమే అన్నది ఆ వ్యాఖ్యలు చేసిన పెద్ద మనుషుల కు తెలియదా అంటే అన్ని తెలిసే జరిగాయన్న చర్చలేక పోలేదు. సంఘటన జరిగి రోజులు గడుస్తున్నా ఆ వ్యాఖ్యలు విన్న ప్రజానీక ఆగ్రహం కట్టలు తెంచుకొని వస్తుందని ఆయా ప్రాంత ప్రజలు ద్వారా వెల్లడి కాబడుతోంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షనిజం కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో దశాబ్దాలుగా ఉన్న కుల, రాజకీయ కక్షల హింసాత్మక రూపం. ఇది ప్రధానంగా వర్గ పోరాటాలు, రాజకీయ ఆధిపత్యం, భూ వివాదాల చుట్టూ తిరిగింది.. 1980, 90లలో ఈ హింస పతాక స్థాయికి చేరినా, కాలక్రమేణా సామాజిక అవగాహన, మార్పుల వల్ల తగ్గుముఖం పట్టిందిప్రస్తుతం ఫ్యాక్షనిజం దాదాపు తగ్గినప్పటికీ, రాజకీయ ఉద్రిక్తతలు అప్పుడప్పుడు కనిపిస్తుంటాయి

రక్తంతో తడిసి ముద్దయిన నేలతల్లి ఒడిలో ఎన్నో తలలు తెగిపడిన పరిస్థితి నుంచి రెండు దశాబ్దాల క్రితం నుంచి శాంతి మొక్కలు మొలిచి ఏపుగా చెట్లు పెరుగుతూ ఫలాలు అందిస్తున్న తరుణంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలపై ప్రముఖ పత్రికాధిపతి ఛానల్ చేసిన వ్యాఖ్యలు రాయలసీమ ప్రాంత ప్రజల గుండెల్లో తీరని చిచ్చు పెట్టినట్లయింది.

యేదుగురి సందింటి జగన్మోహనరెడ్డి అలియాస్ వై.యస్.జగన్మోహనరెడ్డి లేదా జగన్ గా సుపరిచితుడు) వ్యాపారవేత్త, రాజకీయనాయకుడు, ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి. అతను భారతీయ రాజకీయ పార్టీ అయిన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు. అతను ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి తనయుడు. జగన్మోహనరెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని భారత జాతీయ కాంగ్రెస్లో ప్రారంభించి, 2009 మే నెలలో తొలిసారిగా కడప లోక్‌సభ నియోజకవర్గం నుండి భారతదేశ లోక్ సభ సభ్యునిగా గెలుపొందాడు. తన తండ్రి 2009 లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఓదార్పు యాత్ర చేపట్టాడు. తరువాత భారత జాతీయ కాంగ్రెసుతో విభేదాల కారణంగా పార్టీకి రాజీనామా చేసి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని స్థాపించాడు. 2014 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తన పార్టీ 67 స్థానాలను సాధించి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్నాడురి. తరువాత అతను రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువై 2019 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో 175 స్థానాలలో 151 స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించాడు. 2024 మే నెలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో 11 అసెంబ్లీ సీట్లకు పరిమితమై ప్రతిపక్ష నాయకుని హోదా కోల్పోయాడు. అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదన్నది జగమెరిగిన సత్యం. వైఎస్ జగన్ తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం లో అనేక కష్ట నష్టాలు చవి చూసాడు. పదహారు నెలలు జైలు జీవితం కూడా అనుభవించారు.అయితే 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీ తో అధికారం లోకి వచ్చిన ఆ తరువాత ప్రజలు పదకొండు స్థానాలకు పరిమితం చేయడం జరిగింది. అది ప్రజా తీర్పు. దానికి ఏ రాజకీయ పార్టీ అయినా శిరసా వహించాల్సిందే.ఇక వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ మొదటి నుండి కూడా రాజధాని అమరావతి ఏర్పాటు అభివృద్ధి పై తన అభిప్రాయాన్ని ఏమాత్రం మార్చుకోవడంలేదు. గతంలో మూడు రాజధానుల ప్రతిపాదనలు చేశారు.ఓటమి చెందారు.

ఇక మావిగన్ విషయానికి వస్తే అమరావతికి వ్యతిరేకం కాదంటూనే ప్లాన్–బి పేరిట వైసిపి అధినేత జగన్ కొత్త ప్రతిపాదన చేశారు. తాడేపల్లిలో వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన పోర్టు సిటీ మచిలీపట్నం, విజయవాడ, గుంటూరుల హైవేలను కలుపుతూ కొత్త రాజధానిని ఏర్పాటు చేయాలని అన్నారు. మచిలీపట్నంలోని 'మ' విజయవాడలోని 'వి' గుంటూరులోని 'జియుఎన్–గన్'లను తీసుకుని మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు. ఆ పేరులో 'గన్' ఉందనుకుంటే వేరే పేరు ఏదైనా పెట్టవచ్చని అన్నారు. మచిలీపట్నం నుండి విజయవాడ; విజయవాడ నుండి గుంటూరు మధ్య ఇప్పటికే 110 కి.మీ హైవే ఉందని, ఈ హైవేకు అటుఇటూ క్యాపిటల్ కారిడార్‌గా ప్రకటిస్తే మంచి గ్రోత్ ఇంజిన్ తయారవుతుందని ప్రభుత్వానికి సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అమరావతి అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున కుంభకోణం జరుగుతోందని, ఒకేచోట రెండు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించడం అంటే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పూర్తిగా అన్యాయం చేయడమేనని అన్నారు. దీనికి బదులుగా తాము సూచించినట్లు చేస్తే తక్కువ మొత్తం ఖర్చు కావడంతో పాటు, స్కామ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదని చెప్పారు. గతంలోనూ తాము అమరావతిని వ్యతిరేకించలేదని, ఒకేచోట నిధులు ఖర్చు పెట్టడంవల్ల ఉపయోగం లేదనే చెప్పామని అన్నారు. అందువల్లే అభివృద్ధి చెందిన పోర్టుసిటీ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించామని అన్నారు. అమరావతిని శాసన రాజధానిగా కర్నూలును న్యాయరాజధానిగా కొనసాగిస్తామని చెప్పామని తెలిపారు. తనకు ప్రాంతీయ విబేధాలు ఉంటే రాజధానిని రాయలసీమలో పెట్టేవాడినని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి వరకూ ఉన్న టెండర్లను రద్దుచేసిందని, మరలా పాత కంపెనీలకే పనులు అప్పగించిందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద కుంభకోణానికి అమరావతి వేదికవుతోందని చెప్పారు.

అయితే కూటమి ప్రభుత్వం అమరావతి రాజదాని గా గుర్తించేలా గెజిట్ కూడా సాదించడం జరిగింది. దీనిపై ఇరు రాజకీయ పార్టీలు భిన్నమైన వాదనలు వ్యక్తపరుచు కుంటూ ప్రజా క్షేత్రం లో ముందుకు సాగుతూ ఉన్నాయి. అయితే నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన మీడియా ప్రజా ప్రయోజనాలు దెబ్బతీస్తున్నాయని భావిస్తే ఈ సమాజానికి మూలమైన నాలుగు స్తంభాలలో అతి కీలకమైన నాలుగో స్తంభం కాబట్టి విమర్శలు చేయాలి..విశ్లేషణ చేయాలి... ప్రజల్లో చైతన్యం కల్పించాలి అతి సహేతుకమైన మార్గం లో.కానీ కుల .మత ప్రాతిపదికన విడిపోయి కలానికి కుల జాడ్యం తగిలించుకుని అతి పవిత్రమైన భార్య,అక్కా చెల్లి బంధాలను కూడా బలి చేసే బరితెగింపుకు దిగడం భవిష్యత్ తరాలకు అశాంతి ని చేకూర్చే ప్రమాదానికి దారి తీసే విధంగా తయారు కావడం కలం చేసుకున్న కర్మ నా అన్న ఆవేదన వ్యక్తం అవుతోంది.

విమర్శలు కూడా శృతి మించిపోతే సగటు మనిషి కూడా చేవ చచ్చి బ్రతుకుతాడులే అన్న బాల్లుపెక్కిన బడాయి తనం బాహ్యప్రపంచానికి మేలు చేకూర్చలేదనే ది గ్రహించకపోతే కాలగతులు తారుమారు అవ్వక తప్పదనే సంఘటనలు అనేకం చవి చూసారు ఈ ప్రజలు.కాబట్టి ప్రజలకు అవసరమైన భావాలు అందించే వైపు జర్నలిజం కూడా అడుగులు వేస్తే భవిష్యత్ తరాలకు బాసటగా నిలుస్తుందని పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

### ఆత్మరక్షణలో కాంగ్రెస్ !



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొంగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పలేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పలు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూముల కు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచు కుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ఃూజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శు క్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

# మహారాష్ట్రలో భూకంపం

కాగా, ఈరోజు ఉదయం 8.45 గంటలకు సంభవించిన భూకంప తీవ్రత 4.7గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సిఎస్) వెల్లడించిందని నాందేడ్ అధికారులు తెలిపారు. అలాగే హింగోలి జిల్లాలోని వాస్మత్ తాలుకాలో షిర్లి గ్రామంలో భూకంప కేంద్రం భూమికి పది కిలోమీటర్ల లోతులో ఉందని అధికారులు పేర్కొన్నారు. హింగేలి పొరుగున ఉన్న నాందేడ్ నగరం, గ్రామీణ ప్రాంతాలు, అర్ధాపూర్, హడ్గావ్, హిమాయత్‌నగర్ తాలూకాలు, పర్బణి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు సంభవించాయని అధికారులు తెలిపారు. అయితే భూకంపం సంభవించిన ప్రాంతాల్లోని పౌరులు ప్రశాంతంగా ఉండాలని, నియమాలను పాటించాలని స్థానిక అధికారులు కోరారు. ముందు జాగ్రత్తగా నాందేడ్, పర్బణిలో అత్యవసర ప్రతిస్పందనా బృందాలు అక్కిడికి చేరుకున్నాయి. అలాగే రేకుల కప్పులున్న ఇళ్లల్లో నివసించే ప్రజలు.. రేకులపై ఉంచిన బరువైన రాళ్లను తొలగించి.. వాటికి బదులుగా



బోల్టులతో షీట్లను బిగించుకోవాలని అధికారులు సూచించారు. భూ ప్రకంపనలు సంభవించినా, లేదా అసాధారణ శబ్దాలు వినిపించినా వెంటనే బహిరంగ ప్రదేశాలకు వెళ్లి అత్యవసర హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి పరిపాలనా యంత్రాంగానికి తెలియాలని నాందేడ్ జిల్లా యంత్రాంగం ప్రజలకు సూచించింది.

### 'జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి సరైన సమాధానం ఇస్తుంది'

హైదరాబాద్, బెంగుళూరు నిరంతరం పెరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ మొత్తం ఆదాయంలో 70 శాతం హైదరాబాద్ నుంచి వస్తుందని చెప్పారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో ప్రథమ స్థానంలో ఉందంటే ఆది హైదరాబాద్ వలనేనన్నారు. రాజధానిలో 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని తెలిపారు. ఎకరం ఇప్పుడున్న రేట్ల ప్రకారం రూ.10 కోట్లు విలువ వేసుకున్నా రూ.50 వేల కోట్లు అవుతుందని చెప్పారు. భవిష్యత్ లో రూ.20 కోట్లు వేసుకుంటే ఆ భూమి విలువ రూ.లక్ష కోట్లు అవుతుందని వివరించారు. ఇలాంటి విషయాలు తెలియని వారు చేసే విమర్శలను పట్టించుకోవల్సిన అవసరం లేదన్నారు. అమరావతి అనేది నిరంతరం అభివృద్ధి చెందుతుంటుందని చెప్పారు. అభివృద్ధికి ముగింపు అనేది ఉండదు అని అన్నారు. హైదరాబాద్ కు ఒఆర్ఆర్ ఎయిర్ పోర్ట్, ఐటీ, నాలెడ్జ్ ఎకానమీ ఇవన్నీ కూడా ఆదాయాన్ని పెంచాయని తెలిపారు. సైబరాబాద్ వలన హైదరాబాద్ నేటికి అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి ఒక్క రోజుతో ఆగదు... అది నిరంతరం జరిగే ప్రక్రియ అని సిఎం చంద్రబాబు అన్నారు.

### కామ్రేడ్స్ మీరు నా హృదయంలో ఉంటారు



కామ్రేడ్లుగా మాతో కలిసి ప్రయాణించడానికి తమిళనాడు విక్టరీ లీగ్‌లో చేరిన పోలింగ్ బూత్ కన్వీనర్లు, సభ్యులు, నా ప్రియమైన స్నేహితులు, లీగ్‌పై అపారమైన ప్రేమ ఉన్న స్నేహితులరా మీరందరూ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి పని చేపట్టండి. విజిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ముఖాముఖిగా కలిసి విజ్ఞప్తి చేయాలి' అని విజయ్ బూత్‌స్థాయి కన్వీనర్లును కోరారు. రాబోయే పది రోజులు మీకు అనుకూలమైన సమయాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో మీరు నివశించే ప్రాంతాల్లోని ఇంటింటికి వెళ్లి, మన సొంత ప్రజలైన తమిళనాడు ప్రజలను ప్రతిరోజూ కలిసి లీగ్ అభ్యర్థులకు మద్దతుగా విజిల్ గుర్తుకు ఓటు వేయమని విజ్ఞప్తి చేయండి. ఈ క్షేత్రస్థాయి పనిలో స్వచ్ఛంద సేవకులుగా పాల్గొనవలసిందిగా ఆ పార్టీ కార్యకర్తలను ఆయన అభ్యర్థించారు. ఈ ఎన్నిక కేవలం మన కోసం మాత్రమే కాదని, ఇది ఒక గొప్ప మార్పు కోసం, ఒక తరం కోసం జరిగే ఎన్నిక అని వివరించాలని విజరు కోరారు. ఈ ఎన్నికల్లో మీ నిస్వార్థ కృషిని అంకితం చేసి, మన విజయయాత్రకు బలాన్ని చేకూర్చండి అని విజయ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి

## ఘనంగా నివాళి అర్పించిన చంద్రబాబు, మంత్రులు

అమరావతి, : మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఘన నివాళు లర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మంత్రి లోకేశ్ కొనియాడారు. ఆ మహాత్ముని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి పోస్టు చేశారు.'మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశాబ్ది జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రి సవిత అన్నారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే లక్ష్య సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

### బిజెపి అధికారంలో పౌరసత్వ (సవరణ) చట్టం అమలు

వారి భాగస్వామ్యం చూస్తుంటే కచ్చితంగా బెంగాల్‌లో బిజెపి విజయం సాధిస్తుందని స్పష్టమైన సంకేతం కనిపిస్తోంది. ఎక్కడైతే భారీగా ఓటింగ్ జరిగి, మహిళలు పాల్గొన్నారో అక్కడ కచ్చితంగా బిజెపి– ఎన్‌డిఎ భారీ మెజారిటీ పొందిందని మోడీ అన్నారు. ఈ సందర్భంగా మోడీ తాజాగా పోలింగ్ జరిగిన కేరళ గురించి ప్రస్తావించారు. కేరళలో పరిస్థితి ఎలా ఉందంటే.. ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు రెండూ తాము గెలుస్తామని ప్రకటించుకోవడం లేదు. ఇంచుమించు బెంగాల్ కూడా అదే స్థితిలో ఉంది. బెంగాల్‌లో బిజెపి విజయం దిశగా దూసుకుపోతోంది. మీ ఉత్సాహం, శక్తి మాకు విజయాన్ని అందిస్తాయి అని ప్రధాని మోడీ ర్యాలీకి హాజరైన ప్రజలను, మహిళలనుద్దేశించి అన్నారు. బెంగాల్‌లో బిజెపికి పెరుగుతున్న మద్దతును చూసి టిఎంసి ఆందోళన చెందుతూ అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మోడీ ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే.. వారి అవినీతి దుకాణాన్ని మూసివేస్తుందని మీరు కచ్చితంగా నమ్మొచ్చు. బెంగాల్‌లోని సోదరీమణులు, కుమార్తెలందరికీ నెలకు రూ. మూడు వేల ఇస్తామని బిజెపి హామీనిచ్చింది అని మోడీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. అలాగే బిజెపి అధికారంలోకి వస్తే పౌరసత్వ (సవరణ) చట్టాన్ని వేగవంతంగా అమలు చేయనున్నట్లు మోడీ ప్రకటించారు.

### మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు 6 నెలలు జైలు శిక్ష



అయితే అప్పటి టూటౌన్ పోలీసులు అమర్‌నాథ్‌పై ఆత్మహత్యాయత్నం నేరం కింద కేసు నమోదు చేశారు. విచారణ పూర్తవడంతో, సాక్ష్యాధారాలను పరిశీలించిన రైల్వే కోర్టు అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వరలక్ష్మి తీర్పునిచ్చారు. అమర్‌నాథ్ కు ఆరు నెలల జైలు శిక్షతోపాటు, రూ.5 వేలు జరిమానాను విధించారు. అయితే ఈ తీర్పుపై గుడివాడ అమర్‌నాథ్ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

# సత్యదేవుని సన్నిధిలో సత్యం లోపించిందా..!

**హుండీ ఆదాయం అంతా వారికేనా? :**

సామాన్య భక్తుడు స్వామివారికి సమర్పించుకునే కానుకలు, మొక్కుల ద్వారా వచ్చే నెలసరి హుండీ ఆదాయం దాదాపు కోటి రూపాయల వరకు ఉంటుంది. సరిగ్గా ఇదే మొత్తాన్ని (సుమారు ?96 లక్షలు ం మెటీరియల్ ఖర్చులు) శానిటరీ కాం ట్రాక్టర్‌కు చెల్లిస్తుండటం గమనార్హం. అంటే భక్తుల చందాలన్నీ కేవలం ఊడ్వడానికే సరిపోతున్నాయా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. పారిశు ధ్య పనులకు పద్మావతి అనే కాంట్రాక్టు సంస్థ 413 మంది సిబ్బందిని చూపిస్తూ జీతాలు పొందుతోంది. కానీ, సత్యగిరి, రత్నగిరి, ఉపాలయాలు మరియు నమూనాలయాల వద్ద పరిశీలిస్తే ఆ సంఖ్యలో సగం మంది కూడా కనిపించడం లేదనే బహిరంగ చర్చకు నడుస్తోంది. బయోమెట్రిక్ విధానంలో లోపాలా లేదా అధికారుల మిలాఖత్ వల్లే ఈ అక్రమం సాధ్యమవుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

**పెరిగిన మెటీరియల్ బిల్లులు – తరిగిన నాణ్యత**

మెటీరియల్ కోసం గతంలో కంటే అదనంగా ?4 లక్షలు పెంచి, నెలకు ?12.60 లక్షలు చెల్లిస్తున్నా, కనీసం బ్లీచింగ్ పౌడర్ లేదా ఫినాయిల్ వాసన కూడా రావడం లేదని భక్తులు వాపోతున్నారు. నాసిరకం చీపుర్లు, నాసిరకం కెమికల్స్ వాడుతూ నిధులు కాజేస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పని ఒత్తిడి పేరుతో మేనేజర్ స్థాయి వ్యక్తులు మహిళా సిబ్బందిని వేధించడం, నోటితో చెప్పలేని మాటలతో దూషించడం ఇక్కడ నిత్యకృత్యంగా మారిందని మహిళలు ఆవేదన చెందుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పారిశుధ్య కార్మికులు కుమిలిపోతున్నారని వదంతులు వినిపిస్తున్నాయి. 2025 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు జరిగిన చెల్లింపులపై తక్షణమే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ జరపాలని. ప్రతిరోజూ విధులకు హాజరవుతున్న సిబ్బంది సంఖ్యను ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీల ద్వారా నిర్ధారించాలని నిబంధనలు ఉల్లంఘించి, మహిళా సిబ్బందిని వేధిస్తున్న కాంట్రాక్ట్ సంస్థను వెంటనే రద్దు చేసి, సదరు సంస్థను 'బ్లాక్ లిస్ట్'లో పెట్టాలని ,పారిశుధ్యం కోసం వినియోగిస్తున్న మెటీరియల్ వివరాలను, సిబ్బంది హాజరును దేవస్థానం వెబ్‌సైట్‌లో బహిరంగపరచి సత్యదేవుని పవిత్రతను కాపాడాలని ,అవినీతి తిమింగలాల నుండి రత్నగిరిని రక్షించండంటూ పలువురు పుర ప్రముఖులు,భక్తులు ప్రభుత్వ పెద్దలను కోరుతున్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు





కృష్ణాజిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి):
సమాజంలోని అసమానతలపై పోరాడి, అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం వలందపాలెం సెంటర్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించిన అనంతరం, జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో నిర్వహించిన అధికారిక వేడుక ల్లో ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

నివాళులర్పించిన ప్రముఖులుఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కృష్ణాజిల్లా తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గా ప్రసాద్ (నాని), మరియు పాల్గొని పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

ముఖ్య అతిథుల ప్రసంగాలు:కొల్లు రవీంద్ర (రాష్ట్ర మంత్రి):"పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య, గౌరవప్రదమైన జీవితం అందించడమే మన లక్ష్యం. 200వ జయంతి సందర్భంగా ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన గౌరవం."డీకే బాలాజీ (జిల్లా కలెక్టర్):"సామాజిక విప్లవకారుడు జ్యోతిబా పూలే గారు నాటి కాలంలోనే విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించారు. నేటి తరం ఆయన సంస్కరించిన విలువలను అందిపుచ్చుకోవాలి. జిల్లా యంత్రాంగం తరపున పూలే ఆశయ సాధనకు ఎల్లప్పుడూ కృషి చేస్తాం." కొనకళ్ళ నారాయణ రావు (ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్):"సమాజంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కర్త పూలే. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక న్యాయం కోసం మనమంతా పునరంకితం కావాలి."

కృష్ణాజిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ "నాడు పూలే గారు చేసిన పోరాటం వల్లే నేడు వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక గుర్తింపు లభిస్తోంది."కుంచె దుర్గా ప్రసాద్ - నాని (మార్కెట్ యార్డ్ చైర్మన్):"బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే. ఆయన జయంతి వేడుకలను ఇలా ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం." మోటమర్రిబాబా ప్రసాద్ (మాజీ మున్సిపల్ చైర్మన్):కార్యక్రమంలో బాబా ప్రసాద్ మాట్లాడుతూ, జ్యోతిబా పూలే వంటి మహనీయుల జయంతి వేడుకలను జరుపుకో వడం ద్వారా వారి సిద్ధాంతాలను భావితరాలకు అందించవచ్చని, మచిలీపట్నం అభివృద్ధిలో అంద రూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ ల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిబా పూలే సేవలను కొనియాడారు. సభానంతరం పూలే ఆశయాలపై వక్తలు ప్రసంగించి, విద్యార్థులకు ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపుని చ్చారు.



## నా పెడన ప్రజల సంక్షేమమే నా ప్రాధాన్యం

### రూ.34 లక్షల విలువ గల CMRF చెక్కులను పంపిణీ చేసిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజా భూమి పెడన

కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.34 లక్షల విలువ గల CMRF చెక్కులను పంపిణీ చేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే ఈ సహాయం వారి కుటుంబాలకు కొంత ఊరటనిస్తుంది.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను. మీకు అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను అని తెలిపారు..

## మహాత్మా జ్యోతి రావు పులే బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త ...

ప్రజాభూమి పెడన

కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారు అన్నారు.సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవ కుడు,సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.





## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం:కృత్తివెన్ను ఎస్ఐ పైడి బాబు

ప్రజా భూమి పెడన

వాహనదారులు రహదారి భద్రతా నియమాలను పాటించాలని కృత్తివెన్ను మం డల ఎస్సై పైడి బాబు సూచించారు. కృత్తివెన్ను జాతీయ రహదారి, ప్రధాన కూడలిలా వద్ద శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనాల అతివేగంగా, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి, సరైన పత్రాలు లేని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు పలు వాహనాలకు జరిమానాలు విధించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వ రాదని తెలిపారు. బైక్ పై వెళ్లేవారు హెల్మెట్ ధరించకపోవడంతో ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గిలకలదిండిలో కాంగ్రెస్ బృందం క్షేత్రస్థాయి పర్యటన





**క్షుద్రపూజల కలకలంపై ప్రజలతో చర్చించిన నాయకులు**
**ప్రజలెవరూ భయపడొద్దు.. అండగా ఉంటాం శ్రీరామ పవన్‌ధీర్ శానం**

మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి):
మచిలీపట్నం శివారు గిలకలదిండి ప్రాంతంలో గత కొన్ని రోజులుగా బ్లాక్ మ్యాజిక్ (క్షుద్ర పూజలు) జరుగుతున్నాయనే ప్రచారం స్థానికంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ బృందం శనివారం అక్కడ క్షేత్రస్థాయిలో పర్యటించింది. సుమారు 40 కుటుంబాలను స్వయంగా కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అధికారుల దృష్టికి తీసుకెళ్తాం: శ్రీరామ పవన్‌ధీర్ శానంఈ సందర్భంగా మచిలీపట్నం కాంగ్రెస్ కోఆర్డినేటర్ అభ్యర్థి శ్రీరామ పవన్‌ధీర్ శానం మాట్లాడుతూ, ప్రజలు తీవ్ర భయాందోళనల మధ్య గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ ప్రాంతంలో జరుగుతున్న అనుమానాస్పద ఘటనలపై వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది. ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసులు తక్షణమే తనిఖీలు చేపట్టాలి. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందించాలి. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణ ముఖ్యం: విస్సంసెట్టి విజయభాస్కర్‌కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు విస్సంసెట్టి విజ య భాస్కర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో లేదా ఇతర ప్రచారాల ద్వారా అనవసర భయాలను వ్యాప్తి చేయవద్దని కోరారు. శాంతిభద్రతలను కాపాడే దిశగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఈ 40 కుటుంబాల భద్రత విష యంలో జిల్లా స్థాయి అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు.ఆందోళనలో స్థానికులు: గత కొద్ది రోజులుగా తమ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల కదలికలు, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తున్నాయని స్థానికులు కాంగ్రెస్ బృందానికి వివరించారు. ప్రజల భద్రత కోసం గిలకలదిండిలో నిఘా పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనలో జనసేన అగ్రభాగం : బండి రామకృష్ణ

**మచిలీపట్నంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)
భారతదేశ సామాజిక విప్లవ పితామహుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు మచిలీపట్నంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక సమానత్వమే ధ్యేయంఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో విద్య, సమానత్వం కోసం పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహాత్మ పూలే ఆశించిన సమసమాజ స్థాపన కోసం జనసేన పార్టీ అహర్నిశలు కృషి చేస్తోంది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యత దక్కాలన్నదే పవన్ కళ్యాణ్ గారి ఆశయం. పూలే బాటలో నడుస్తూ పేద ప్రజల గొంతుకగా జనసేన నిలుస్తుంది అని ఆయన పేర్కొన్నారు.తరలివచ్చిన జనసైనికులు - నాయకులుఈ కార్యక్రమంలో బండి రామకృష్ణతో పాటు జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలే విగ్రహం వద్ద జనసైనికులు నినాదాలు చేస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గడ్డం రాజు, మండల అధ్యక్షులు గళ్ళా తిమోతి, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, నాయకులు కొట్టే వెంకట్రావు, పినిశెట్టి వేణుగోపాల్, గంపల భవాని, జన్ను నాగరాజు, మహమ్మద్ సమీర్, మహమ్మద్ బాషి, కొక్కు లక్ష్మణ్, చిలంకుర్తి పిచ్చయ్య, తోట భాస్కరరావు, త్రిపురారి తరుణ్ కుమార్, తోట రాజేష్, సంకుల నాని, కందుల ఫణి, ఈవన మణి బాబు, ఎరువ శ్రీనివాసరావు, బీరం సుదర్శన్, చింతగుంటల శ్రీనివాసరావు, గంపల కృష్ణ, నరహరిశెట్టి రామ్, కర్రి మహేష్ బాబు, వడ్డీ చిరంజీవి, కురపు యేసు, పలనియప్ప కోటిరెడ్డి, దాసరి నవీన్, గున్నం వాసు, ఏడుంబాకుల వాసు, బండి కరుణాకర్, బొద్దుల పవన్, వంపుగడవల చరణ్, వేమూరి చక్రి, మైకెల్, మణికంత, నాయుడు, శాయన శివయ్య మరియు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా మహత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి

ప్రజాభూమి పెడన



మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా గూడూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, కూటమి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పిం చారు, ఈ సందర్భంగా గూడూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు మాట్లాడుతూ బలహీనవర్గాల దినజన బాంధ వుడు తమ సమాజ నిర్మాణ కృషివలుడు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని అన్నారు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు సామాజిక న్యాయం కోసం అచంచలంగా పోరాడిన సంస్కర్త బాలికల విద్యా హక్కు కల్పించిన ప్రథమ యోధుడు అన్నారు, పిఎసిఎస్ చైర్పర్సన్ తలుపుల కృష్ణ మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా బహుజనుల బతుకులలో వెలుగులో నింపిన గొప్ప వ్యక్తి అని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, కాట్రేడ్డి నాగ మురళి, కాట్రగడ్డ సత్యనారాయణ, బేతల స్వామి, కటకం నాగమల్లేశ్వరరావు, బచ్చుల శ్రీను, బొర్రా నాగరాజు, అట్లూరి శ్రీను, చిన్నం వెంకటేశ్వరరావు, డొక్కు బాబురావు, పోతన రంగ, మాగంటి రాందాసు,ముక్కు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఫీల్డ్ ట్రైనింగ్ డెమో

ప్రజాభూమి పెడన

సెన్సెస్ 2027 ట్రైనింగ్ లో భాగంగా శనివారం పెడన పురపాలక సంఘ కమిషనర్, డి. కొండయ్య ఆధ్వర్యంలో ఫీల్డ్ ట్రైనర్స్, ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్ తో ఫీల్డ్ ట్రైనింగ్ డెమో పెడన పట్టణ 16వ వార్డులో డోర్ నెంబర్ 15/177-12 నందు నిర్వహించబడినది.

## బడుగుల ఆశాజ్యోతి పూలే ఆశయ సాధనే ధ్యేయం : ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ

**జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)
సామాజిక విప్లవ యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలను కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పూలే బాటలో కూటమి ప్రభుత్వం:ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. 1848లోనే తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం పాఠశాల స్థాపించిన మహనీయుడని గుర్తుచేశారు. మహిళా విద్య, దళిత వర్గాల హక్కుల కోసం ఆయన పడిన తపన నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పూలే ఆశయాలకు అనుగుణంగానే పాలన సాగిస్తున్నారు. ప్రతి బీసీ కుటుంబం నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని కొనకళ్ళ పేర్కొన్నారు.బీసీలకు రాజ్యాధికారం - గోపు సత్యనారాయణ:జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ, బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిందన్నారు. చంద్రబాబు హయాంలో బీసీ రక్షణ చట్టం, గురుకులాల అభివృద్ధి వంటి పథకాలతో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, మోటమర్రి బాబా ప్రసాద్, కుంచె నాని, కాసాని భాగ్య రావు, బచ్చుల బోసు బాబు, గోకుల శివ, తలారి సోమశేఖర్, మరకాని సమతా కీర్తి, ఎన్. వసంతకుమారి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనే వైఎస్ఆర్సిపి లక్ష్యం: పేర్ని కిట్టు

**మచిలీపట్నంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)
సామాజిక విప్లవకారుడు, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పూలే బాటలో జగనన్న పాలనఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల కు విద్య, సమానత్వం అందించేందుకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.మహా త్మ జ్యోతిరావు పూలే కన్న కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిజం చేస్తున్నారు. నాడు పూలే ఆశించిన సామాజిక న్యాయం, నేడు మన రాష్ట్రంలో 'అమ్మ ఒడి', 'విద్యా దీవెన' వంటి పథ కాల ద్వారా పేద విద్యార్థులకు చేరువవుతోంది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యే యం గా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనిచేస్తోంది." అని కిట్టు పేర్కొన్నారు.పాల్గొన్న ముఖ్య నేతలుఈ కార్య క్ర మంలో పేర్ని కిట్టుతో పాటు పలువురు పార్టీ ముఖ్య నేతలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొని పూ లే సేవలను స్మరించుకున్నారు.లంకె వెంకటేశ్వరరావుచిట్టినేట్ నాగేశ్వరరావుబాలజేసుకృష్ణభగవాన్ వన్నెం రెడ్డి రామకృష్ణమరియు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, అనుబంధ విభా గాల నాయకులు ఈ నివాళులర్పించిన వారిలో ఉన్నారు. కార్యకర్తలు 'మహాత్మ పూలే అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. ఈ వేడుక వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## శ్రీ సీతారాముల వేణుగోపాల స్వామి వార్షికోత్సవం



**కొమాళ్ళపూడి గ్రామంలో శ్రీ సీతారాముల వేణుగోపాల స్వామి వార్షికోత్సవ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్**

ప్రజాభూమి పెడన

కృత్తివెన్ను మండలం కొమాళ్ళపూడి (గొల్లగూడెం) గ్రామంలో శ్రీ సీతారామచంద్రుల & వేణుగోపాల క్రిష్ణ స్వామి వార్ల 18 వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి



## సమానత్వానికి ప్రతీకగా పూలేకు ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక జూట్ మిల్లు సెంటర్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విప్లవానికి పునాది వేసిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు భారత సమాజాన్ని మార్గనిర్దేశం చేసినవని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఆయన ఆశయాలు నేటికీ ప్రాసంగికమని తెలిపారు. పూలే చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి పండు, 44వ డివిజన్ కార్పొరేటర్ పొలిమేర దాసు, నాయకులు సరిది రాజేష్, బోండా రాము నాయుడు, బొత్స మధు, కొండల ప్రసాద్, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం శనివారం ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి, పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంకా రామోహన్, చక్రవర్తి, పెద్దిరెడ్డి పద్మా నాయుడు, వెంకన్న, వెంకట రాజు, చినబాబు, వేల్పుల వెంకటేశ్వరరావు, సిహెచ్. నాగేశ్వరరావు, భూషణం, కుమార్, కేఎస్ఎల్ మూర్తి, సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

## నానో టెక్నాలజీపై అంతర్జాతీయ వెబినార్

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



డా.ఆర్‌విఆర్ ఎన్ఆర్ఐ ఐటి డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సెమీకం డక్టర్ నానోస్ట్రక్చర్లపై వెబినార్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆస్ట్రేలియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడు, ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ ఎమెరిటస్ ప్రొఫెసర్ చెన్నుపాటి జగదీష్ పాల్గొ ని నానోస్ట్రక్చర్ల వినియోగాలు, ప్రాధాన్యతపై వివరించారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొం దిస్తాయని తెలిపారు. ప్రో వైస్ చాన్సలర్లు జి. సాంబశివరావు, సి. నాగభాస్కర్ కార్యక్రమాన్ని అభినందించారు. డా. ఆర్. సునీత స్వాగతం పలికగా, విభాగాధిపతి డా. కె. రామాంజనేయులు పరిశోధన కార్యక్రమాలపై వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ప్రశ్నోత్తరాల ద్వారా అవగాహన పెంచుకున్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు - యలమదలలో రూ.1.04 కోట్ల పనులకు శ్రీకారం



ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు మండలం యలమదల గ్రామంలో శనివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి రూ.1.04 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో ఇప్పటికే రూ.5 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టిస్తున్నా ప్రజాహితం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, యువతకు భారీగా ఉద్యోగాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు తక్కువ ధరలో భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## అభయ కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ పుష్పయాగం

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని విజయవాడ రోడ్డులో ఉన్న శ్రీ అభయ కోదండ రామస్వామి వారి ఆలయంలో శనివారం ఉదయం పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. సీతారామ కళ్యాణం జరిగి 16 రోజులు పూర్తైన సందర్భంగా వైఖానసాగమోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామిజి ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం కార్యక్రమాలతో ప్రారంభమైన పూజలు లక్ష తులసి దళార్చనతో కొనసాగి, విశేష పూలతో స్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. వేదమూర్తుల వేదపారాయణం, భక్తుల శ్రీరామ నామసంకీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. శుభగిరి శ్రీనివాస సత్సంగ వ్యవస్థాపకులు రత్నాకరం వెంకట రామకృష్ణ దీక్షితులు, ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, యండూరు ప్రణీత్ అలేఖ్య, యండూరు మిథున్ మౌనిక దంపతులు సహా అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# యూపీఐ చెల్లింపులపై ఆర్‌బీఐ కొత్త రూల్...

### రూ.10,000 దాటితే గంట ఆగాల్సిందే.

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

డిజిటల్ చెల్లింపుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి (పీ2పీ) రూ.10,000 కంటే ఎక్కువ మొత్తాన్ని పంపినప్పుడు, ఆ మొత్తం అవతలి వారికి వెంటనే చేరదు. కనీసం గంట సమయం తర్వాతే వారి ఖాతాలో జమ అవుతుంది. ఆన్‌లైన్ మోసాలు, ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్న సీనియర్ సిటిజన్లను రక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆర్‌బీఐ తెలిపింది.

**రూ.10,000 దాటితే యూపీఐ పేమెంట్స్ హోల్డ్**

యూపీఐ, ఐఎంపీఎస్ ద్వారా జరిపే రూ.10,000కు పైబడిన లావాదేవీలకు ఈ గంట సమయం నిబంధనను వర్తింపజేయాలని ఆర్‌బీఐ సూచించింది. పొరపాటున లేదా మోసపోయి డబ్బు పంపినట్టు గుర్తిస్తే, ఈ గంట సమయంలోగా ఆ లావాదేవీని రద్దు చేసుకునే వెసులుబాటు వినియోగదారుడికి ఉంటుంది. అయితే, దుకాణాలు, ఇతర గుర్తింపు పొందిన వ్యాపారులకు చేసే చెల్లింపులకు ఈ నిబంధన వర్తించదు. వాటికి యథావిధిగా తక్షణమే డబ్బు బదిలీ అవుతుంది.




**వారికి 'వైట్‌లిస్టింగ్' ఫీచర్**

దీంతో పాటు 'వైట్‌లిస్టింగ్' అనే ఫీచర్‌ను కూడా తీసుకురావాలని ఆర్‌బీఐ బ్యాంకులకు సూచించింది. దీని ద్వారా వినియోగదారులు తాము తరచూ, నమ్మకంగా డబ్బు పంపే కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల అకౌంట్లను ఈ జాబితాలో చేర్చుకోవచ్చు. వైట్‌లిస్ట్‌లోని వారికి రూ.10,000 పైబడి పంపినా ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే డబ్బు బదిలీ అవుతుంది. ఈ ప్రతిపాదనలపై మే 8వ తేదీలోగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆర్‌బీఐ ప్రజలను కోరింది. గత నాలుగేళ్లలో సైబర్ క్రైమ్ కేసులు పదిరెట్లు పెరిగిన నేపథ్యంలో ఈ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన జ్యోతిబా పూలే

- మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేశారు
- ఏలూరులో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు
- వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ లు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

సామజిక సంస్కరణలతో పాటు మహిళా విద్యకు పాటిపడిన మహా వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్ లు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఆర్థికంగా గానీ, సామాజికం గానీ ఒక చైతన్యవంతమైన జీవితం సాగించేందుకు విద్య చాలా అవసరమని మహాత్మా జ్యోతిబా పూలే ఆనాడే చెప్పారని, చెప్పడమే కాకుండా దానిని ఆచరించారన్నారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా సమాన హక్కుల కోసం పోరాడారని, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహిళలు గుమ్మం దాటడానికి కూడా ఆలోచించే ఆ రోజులలో మహిళలు విద్యకు కృషిచేసిన మహా వ్యక్తి జ్యోతిబా పూలే అని. ఆయన సహచరి సావిత్రిబాయికి గురువుగా మారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని, మెరుగైన సమాజ స్థాపనకు పూలే కృషిచేశారని కలెక్టర్ ఈసందర్భంగా గుర్తుచేశారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలు చాలా గొప్పవని తెలిపారు. పేదవర్గాల అభివృద్ధికి పూలే చేసిన సేవలు నేటి తరం వారికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిబా పూలే ఒకరని, బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం పూలే అని, 200 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి అన్నారు. . స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారన్నారు.



ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ సమాజంలోని వెనుకబడిన వర్గాలు విద్య, మానవ హక్కులు కోసం మహాత్మా జ్యోతిరావు పూలే అలుపుఎరగని పోరాటం చేశారన్నారు. అత్యంత వెనుకబడిన కులాలు వారికి అభివృద్ధి, సంక్షేమ కోసం పూలే ఎంతగానో కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ఉన్న మహానాయకులు అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిబా పూలే భావాలు, ఆశయాలను ప్రజలలోనికి తీసుకువెళ్లాలన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని , వాటిని సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలు అభ్యున్నతికి వారికి సామాజిక న్యాయం అందించేందుకు తన జీవితాన్ని పూలే అంకితం చేశారన్నారు. సమాజంలో అసమానతలు తొలగడానికి పూలే ఎంతో శ్రమించారన్నారు. బిసిల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా బిసి సంక్షేమ శాఖా అధికారి ఆర్. నాగరాణి , బిసి కార్పోరేషన్ ఈ డి ఎన్ .పుష్పాలత, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర రావు, పర్యాటకాధికారి పట్టాభిరామయ్య, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, వివిధ సంఘాల నాయకులు సిహెచ్. కట్లయ్య, మేతర అజయ్ బాబు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే...

### ఘనంగా నివాళులర్పించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ప్రజాభూమి ఏలూరు.తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి పులే సహకారంతో పోరాటం, ప్రతిఘటన, సంస్కరణకు అంకితం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆదర్శమూర్తి మహాత్మా జ్యోతీరావ్ పులే అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావ్ పులే 199వ జయంతి వేడుకలను ఏలూరు జూట్‌మిల్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత అక్కడ వున్న జ్యోతీరావ్ పులే, సావిత్రిబాయి పులే కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.. కుల, లింగ వివక్షతకు తావులేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్న పులే ఆలోచన విధానాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు తీసుకువెళ్తోందన్నారు. ముఖ్యంగా బీసీల పక్షాన పులే చేసిన అనేక పోరాటాలు,,, వారి అభ్యున్నతికి, పాలనాపరమైన న్యాయానికి కారణమయ్యాయని గుర్తుచేశారు. దేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలేను తీర్చిదిద్దిన ఆదర్శమూర్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అటువంటి మహనీయుని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి చెప్పారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సెక్రెటరీ రెడ్డి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ దాకారపు రాజేశ్వరరావు, కార్పొరేటర్ గూడూరి ప్రసాద్ డివిజన్ ఇంచార్జ్ కప్ప ఉమామహేశ్వరరావు, డివిజన్ కో ఇన్చార్జ్ ఆకుల ప్రసాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్నేపల్లి తిరుపతి, ఏలూరు టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు తంగేటి మనోహర్, సెక్రటరీ కోరాడ బాలకృష్ణ బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ లంక వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు డివిజన్ ఇంచార్జిలు క్లస్టర్ ఇన్చార్జిలు పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవ

### అధికారులకు తక్షణ పరిష్కారాల ఆదేశాలు



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు అండగా నిలవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించిన ఆయన, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనే మన లక్ష్యం

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలులో ఘనంగా మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు
- పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పూలే 200వ జయంతి (ద్విశతాబ్ది) వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సామాజిక కార్యకర్తగా, వర్ణవివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలను, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఒక సామాన్యుడిగా ప్రస్థానాన్ని మొదలుపెట్టి వర్ణ వివక్షపై ఉప్పెనలా పోరాడిన పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన పూలే, నేటి ప్రభుత్వాల విద్యా విధానాలకు దిశానిర్దేశం చేశారని కొనియాడారు. మహిళా విద్య కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు ఆయనని గుర్తుచేశారు. అసమానతలపై పోరాడి సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరాలని పరితపించిన ఆదర్శమూర్తి అని శ్లాఘించారు. "ఆయన చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయాలను నిజం చేయడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి" అని మంత్రి దుర్గేష్ పిలుపు నిచ్చారు. సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. ఆయన జీవితం భావి తరాలకు ఆదర్శనీయమని, చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎ. దుర్గేష్, కమిషనర్ కృష్ణవేణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు మరియు జిల్లా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలి

### –మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు మండలం యనమదల గ్రామంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూలే జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆలోచనలను యువత ఆచరణలో పెట్టాలని సూచించారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, విద్య, మానవ హక్కుల కోసం పూలే చేసిన కృషి అపారమని తెలిపారు. మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి సామాజిక మార్పుకు దారితీసిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలో అసమానతలు తొలగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ నిడదవోలు లక్ష్యం

- మంత్రి కందుల దుర్గేష్
- ఈనెల 18న నిడదవోలులో జరిగే 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొననున్నారని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్
- ముఖ్యమంత్రి పర్యటనను దిగ్విజయం చేయాలని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపు
- మాలకోదూరు చెరువు అభివృద్ధి, ఎస్టీపీ ప్లాంట్లపై కీలక ప్రకటనలకు అవకాశం ఉందన్న మంత్రి దుర్గేష్
- కలెక్టర్, అధికార యంత్రాంగంతో కలిసి సభాప్రాంగణం, హెలిప్యాడ్, కార్యకర్తల సమావేశం కోసం స్థల పరిశీలన, ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి కందుల దుర్గేష్
- కూటమి ప్రభుత్వం కొలువుదీరాక తొలిసారి నిడదవోలుకు సీఎం చంద్రబాబునాయుడు .. కూటమి కార్యకర్తల్లో మొదలైన ఉత్సాహం
- ముఖ్యమంత్రి పర్యటనతో నిడదవోలులో రాజకీయ సందడి – ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు



ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పర్యటనకు రానున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబునాయుడు చారిత్రాత్మక నిడదవోలు నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నందుకు సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా సీఎం నిడదవోలుకు విచ్చేస్తుండటంతో మంత్రి కందుల దుర్గేష్ పట్టణంలోని లయన్స్ హాస్పిటల్ సమీపంలోని మాలకోదూరు చెరువును, చినకాశీరేవు, ప్రజావేదిక కోసం ప్రస్తుతం ప్రెస్ మీట్ జరిగిన ప్రాంతం, కార్యకర్తల సమావేశం కోసం లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం, హెలిప్యాడ్ కోసం పంగిడి రోడ్డులోని బ్రాహ్మణ గూడెం ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి నుండి సీఎం సభావేదికకు వచ్చి తిరిగి వెళ్లేలా రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. ఈ ప్రాంతాల ఎంపికపై సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామన్నారు. ఈ విషయంపై సీఎంవోతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. పూర్తిస్థాయి చర్చలు జరిగాక కార్యక్రమం షెడ్యూల్ రూపొందిస్తామన్నారు. మే1 న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమానికి రావాల్సిందిగా సీఎం చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశానని, తుది నిర్ణయం వచ్చాక ఆ వివరాలు వెల్లడిస్తానన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ .. పట్టణ సుందరీకరణలో భాగంగా రూ. 5.5 కోట్లతో అభివృద్ధి చేయనున్న మాలకోదూరు చెరువును, చినకాశీరేవును పరిశీలించామని, వర్షపు నీరు ఇళ్లలోకి రాకుండా నీటి నిల్వ సామర్థ్యం పెంచడం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సీఎం పర్యటన సందర్భంగా మాలకోదూరు చెరువు సుందరీకరణ, ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుపై కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో చారిత్రాత్మక నిడదవోలు పట్టణానికి సీఎం విచ్చేస్తుండటం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే, మే 1న జరిగే 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి కూడా రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరానని, దీనిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. సీఎం సభకు భారీ ఎత్తున జనం వచ్చే అవకా శం ఉన్నందున ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అంతకుముందు మంత్రి దుర్గేష్ మరియు కలెక్టర్ కీర్తి చేకూరి చినకాశీరేవులోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎ. దుర్గేష్, కమిషనర్ కృష్ణవేణి, పలువురు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా నాయకులు ఇళ్ల పల్లం శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం హాజరయ్యారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పూలే కులరహిత సమాజం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా పోరాటం చేశారని కొనియాడారు. మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు "సత్యశోధక్ సమాజ్" స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, చట్టసభల్లో కూడా వారికి ప్రాతినిధ్యం కల్పించిందని తెలిపారు. పూలే ఆశయాలకు అనుగుణంగా నిస్వార్థ నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాస్, రాష్ట్ర యువ మోర్చా నాయకులు పాలూరి జయప్రకాశ్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కోటిపల్లి దామోదర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పాలాటి మాధవస్వామి, సబ్బవరపు సత్యనారాయణ, మండల యువమోర్చా అధ్యక్షుడు వలపుశెట్టి కిరణ్ తదితరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక హబ్‌గా తుని నియోజకవర్గం

### ప్రభుత్వ విప్ యనమల దివ్య

ప్రజా భూమి ప్రతినిధి–తుని

నియోజకవర్గాన్ని పారిశ్రామిక ప్రగతిలో ముందంజలో నిలుపుతానని ప్రభుత్వ విప్ యనమల దివ్య హామీ ఇచ్చారు. ఆర్థిక వృద్ధి సాధనకు పారిశ్రామికీకరణ అవసరమని, రాబోయే కాలంలో పెట్టుబడులు సాధించి పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామని ఆమె పేర్కొన్నారు. తుని ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి శుభాభినందనలు తెలియజేస్తూ మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు పంపిన సందేశాన్ని సీనియర్ నేత యనమల రాజేష్ ద్వారా అందజేశారు. కారుమూరి భద్రరావు నేతృత్వంలో అతిథి ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయిలతో కలిసి విచ్చేసిన యనమల దివ్యకు వర్తక వాణిజ్య ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఛాంబర్ అధ్యక్షుడిగా కారుమూరి భద్రరావు, కార్యదర్శిగా తాడి వెంకట లక్ష్మీనా రాయణ రెడ్డి, కోశాధికారిగా చోడిశెట్టి లింగరా జు, ఉపాధ్యక్షులుగా కుసుమంచి సత్యనారా యణ, పోతల రమణ, దాసరి జగ్గరాజు, తటవర్తి మురళీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, మలిపెద్ది విశ్వేశ్వర రావు, దంతులూరి బాబు, కేతవరపు నాగేశ్వర రావు, పులపర్తి మహేష్ సహా మిగతా కార్యవర్గ సభ్యుల చేత ఎమ్మెల్యే యనమల దివ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాణిజ్య పరంగా తుని పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, పరిశ్రమల స్థాపనకు ఈ ప్రాంతం అనువుగా ఉన్నందున పారిశ్రామికవేత్తలు పెట్టుబడులతో వచ్చేందుకు ఉత్సాహం చూపుతున్నారని చెప్పారు. తుని ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతుందని, వర్తకులు ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కూటమి నాయ కులు ఇనుగంటి సత్యనారాయణ, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, సూరంపూడి చంద్రశేఖర్, చోడిశెట్టి గణేష్, పరవాడ తాతబాబు, వర్తక వాణిజ్య ప్రముఖులు చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, పెనుగొండ కామరాజు, నరిశే శివాజీ, తటవర్తి రాజా, నార్ల రత్నాజీ, కుచ్చర్లపాటి పవన్, కుక్కడపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

రావులపాలెంలో పూలే గారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, సమాజంలో విద్యా విస్తరణకు ఆయన చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. అలాగే సమాజంలో ఉన్న కుల వివక్ష, అన్యాయాలపై గళమెత్తి ప్రజల్లో చైతన్యం కలిగించిన గొప్ప సంస్కర్తగా పూలే నిలిచారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దారి దీపంలా మార్గనిర్దేశం చేస్తున్నాయని చెప్పారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే గారికి ఘన నివాళులు అర్పించారు.

## నేత్రపర్వంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

116 జంటల పాల్గొనికతో భక్తి వాతావరణం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డులోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం భక్తులను కనువిందు చేసింది. ఈ కళ్యాణంలో సుమారు 116 మంది జంటలు పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఉదయం యాగశాలలో చతుస్థానార్చనలు, నిత్య పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఆలయ శాశ్వత ధర్మకర్తలు పొట్లూరి వెంకట కృష్ణరావు––మీనాక్షి దంపతుల ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు కోయల్ కందాడై వరదరాజ స్వామి, వంశీ కృష్ణమాచార్య, పీతాంబర కృష్ణదాస్ సమక్షంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని బి.ఎస్. వ్రజపతి స్వామి, డి.ఎస్. వ్రజేంద్ర స్వామి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులకు సుమారు 7 వేల మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## కాకినాడలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ ప్రభుత్వాసుపత్రి సమీపంలో గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద 200 వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ తదితరుల ముఖ్య అతిథులుగా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. అంటరానితనం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల ఉన్నతి, మహిళాభ్యుదయం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన ఉద్యమాలు వర్తమాన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ఆద్యుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు, స్త్రీ–పురుష సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన పోరాటం నిరుపమాని కొనియాడారు. భావి తరాలకు బలమైన పునాది వేసిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని సూచించారు. అలాగే, సావిత్రిబాయి పూలే దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళల విద్యా ప్రాధాన్యతను విస్తృతంగా చాటారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యే మార్గమని వారు నమ్మినట్టు గుర్తుచేశారు. వారి అడుగుజాడల్లో నడవడమే వారికి నిజమైన నివాళి అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూలే జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తుందని గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కాకినాడలో పూలే భవనం నిర్మాణం కార్యరూపం దాల్చలేదని, ఇందుకోసం కేటాయించిన భూమి అన్యాక్రాంతం అయిపోయింది అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఇటువంటి మహనీయుల జయంతులు నిర్వహించడం ఎంతైనా ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మేధావిగా జ్యోతిరావు పూలే నిలిచారని అన్నారు. విద్య ద్వారా అసమానతలను తొలగించవచ్చనే నమ్మకంతో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జ్ అధికారి జి. శ్రీనివాసరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, వివధ బిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఎస్,ఎస్టీ, బిసి సంక్షేమ సంఘాల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న మహిళకు సహాయం

–గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు





గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియం ఎదురుగా ఉన్న లేడీస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ కాలుపాదాన్ని కోల్పోయిన మహిళకు ఆర్థిక సహాయం మరియు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్ట్ న్యాయవాది జి. రోనాల్డ్ రాజ్, ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రెటరీ పి. జీవన్ కుమార్, నేషనల్ దళిత్ కథోలిక్ జెఏసి చైర్మన్ పెరికె వరప్రసాదరావు చేతుల మీదుగా బాధిత మహిళకు సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సొసైటీ స్థాపించిన నాటి నుండి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తుండడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు మత్తే బాబి, దళిత నాయకుడు ఈపిచర్ల మణిరాజు, అలాగే వివిధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సొసైటీ అధ్యక్షుడు సొంగ మధుసూదనరావు, కార్యదర్శి యర్రా జయదాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భీమడోలు ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి – ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న మానస ప్రైవేట్ విద్యాసంస్థపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న భీమడోలు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన వంట పూట సెలవును ఇవ్వకుండా విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడుతున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ఇతర విద్యాసంస్థలు సెలవు పాటిస్తుంటే, భీమడోలులోని మానస విద్యాసంస్థ మాత్రం నిబంధనలు పాటించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాల్సిన ఎంఈఓ స్పందించకుండా యాజమాన్యానికి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి ఎంఈఓపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత విద్యాసంస్థపై కూడా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మణికంఠ, హార్దిక్, మురళీకృష్ణ పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను 12వ తేదీ నుండి రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రకటించింది. ఈ విషయాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్య క్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ వెల్లడించారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో కబడ్డీ పోటీల పోస్టర్లను రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ, క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కబడ్డీ పోటీలను సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా, పోటీ లకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచితంగా పాల్గొనే అవకాశం కల్పిస్తున్న ట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన జట్లు ఆదివారం మధ్యాహ్నం లోపు తమ నమోదు పూర్తి చేసుకుని రిపోర్ట్ చేయాలని నిర్వాహకులు సూచించారు. ఈ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు ప్రతిభను ప్రదర్శించే మంచి వేదికగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జ్యోతిరావు పూలే దంపతుల ఆశయ సాధనకు కృషి చేయాలి

### ప్రభుత్వ విప్ యనమల దివ్య

ప్రజా భూమి ప్రతినిధి–తుని

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, విద్య కోసం పరితపించిన మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులని ప్రభుత్వ విప్ శ్రీమతి యనమల దివ్య కొనియాడారు. తుని పట్టణంలోని కూటమి కార్యాలయం వద్ద బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ఇనుగంటి సత్యనారాయణ అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మున్సిపల్ పార్కు వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయిలతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్యకు బీసీ ఐక్యవేదిక నాయకులు పక్కుర్తి గోవిందరావు, జానా గౌరీశంకర్, కరెళ్ళ గణపతిరావు, కర్రి వెంకటరమణ తదితరులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలకు చదువు అబ్బాలని ఆనాడే పోరాటం చేసిన గొప్ప సంస్కర్తలు పూలే దంపతులని, వారి లక్ష్య సాధనకు బీసీ సంఘాలన్నీ ఒకే తాటిపై పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ రాజు, మోతుకూరి వెంకటేష్, సూరంపూడి చంద్రశేఖర్, కుక్కడపు బాలాజీ, చోడిశెట్టి గణేష్, పరవాడ తాత బాబు, చిటికెల శ్రీనివాసరావు, సుర్ల బోడయ్య, తమరాన సత్యనారాయణ, తమరాన వరలక్ష్మీ రామకృష్ణ, మామిడి దాసు, అల్లు రాజు, దండెం నాగు, గెద్దమూరి శివ, వంగలపూడి వంశీ, అహ్మద్, నెల్లిపూడి బ్రహ్మాజీ, రాజబాబు, ఎండపల్లి నాగేశ్వరరావు, మాచర్ల బాబ్జీ మరియు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 12 ఏప్రిల్ 2026

# మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

**నగరంలోని జడ్పి ప్రాంగణంలో వున్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎంపీ అంబికా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ ప్రాంగణంలో వున్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డిపీఆర్సీ మీటింగ్ హాల్ లో జయంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్, తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతిబా పూలే చెప్పినది విద్యపై దృష్టి పెట్టాలన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే... ఆదర్శనీయులన్నారు. జిల్లాలో ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నామని, అంటరానితనం ఉన్న చోట్ల ఖచ్చితంగా సివిల్ రైట్స్ దేని నిర్వహించి అందులో తాము కూడా పాల్గొంటామన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్ళాలని, బాగా చదువుకోవాలని, తన జీవితం కూడా విద్య వల్లే మారిందని, తాను ఈ స్థాయిలో ఉండేందుకు విద్య ఎంతగానో తోడ్పడిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్, పూలే చూపిన బాటలో నడవాలన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్ చేశామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ లలో అన్ని సీట్లు పూర్తి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాబోయే అకడమిక్ ఏడాదిలో అన్ని సీట్లు పూర్తి చేయాలని, అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల వారికి సమానంగా అవకాశాలు, హక్కులు కల్పించాలని ఆయన పోరాడారు. తన సతీమణి అయిన సావిత్రి బాయి పూలేని చదివించారని, వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. మనమందరం సమాజానికి ఉపయోగపడేలా మెలగాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం, పేదల పట్ల ఉన్న వివక్షను రూపుమాపేందుకోసం అహర్నిశలు కష్టపడి దశాబ్దాల క్రితమే సమాజంలో ప్రతి ఒక్కరికి జీవించే హక్కు ఉందని, ప్రతి ఒక్కరికి చదివే హక్కు ఉందని మహాత్మా జ్యోతిబా పూలే పూర్తిస్థాయిలో పోరాడి మనందరికీ మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు. బిసిల కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే చూపించిన మార్గంలో అందరం నడవాలని, అందరికి జ్యోతిబా పూలే శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడే విద్య యొక్క ప్రాముఖ్యతను జ్యోతిబా పూలే తెలిపారని, కులవివక్ష ఉన్న రోజుల్లో ఆర్థికంగా బాగుపడాలంటే విద్య ఉండాలని తెలియజేశారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బిసిలకు ఎన్నో అవకాశాలు ఇచ్చారని, సీఎం చంద్రబాబు ఎస్టీ, ఎస్సి, బిసిలకు 60 శాతం పదవులు ఇచ్చారని, మంత్రి లోకేష్ బడుగు బలహీన వర్గాలకు మంచి నాణ్యమైన విద్య అందిస్తున్నారని, జ్యోతిబా పూలే ఆశయాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఉమ్మడి జిల్లాలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాలు 9 నియోజకవర్గాలలో ఉన్నాయని, అన్ని నియోజకవర్గాలలో పూలే విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే 200 సంవత్సరాల కింద జన్మించారన్నారు. జ్యోతిబా పూలే స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పడిందన్నారు. జ్యోతిబా పూలే జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించేలా చూశారని, కూటమి ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బిసిలకు సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ బిసిల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు. ఆ రోజుల్లోనే మహిళలకు చదువు ఉండాలని పోరాడారని, అసమానతలను రూపుమాపారని, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలువురు డైరెక్టర్లు పరమేశ్వర్, లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్, ఆదినారాయణ, తదితరులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ.. పూలే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. మహిళలకు విద్య ఎంతో ముఖ్యమైనదని, జ్యోతిబా పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బీసీ వెల్ఫేర్ డిడి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు ఈశ్వరయ్య, పిఎల్ఎన్.మూర్తి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ కుమార్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, శాప్ డైరెక్టర్ బొమ్మనేని శివ, నాయి బ్రాహ్మణ డైరెక్టర్లు ఆదినారాయణ, కడియాల కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఏపీఐఐసి కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్, జిల్లా గ్రంథాలయం సంస్థ సెక్రెటరీ కమ్మన్న, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఆయా సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**- : క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరుగుతోండగా, నగరంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా సమగ్ర పరిశీలన చేశారు. శనివారం నగరంలోని వేణుగోపాల్ నగర్, గుత్తి రోడ్డు, చెరువుకట్ట రోడ్డు, పాత ఊరు బస్టాండ్, నీరుగంట వీధి, శ్రీకంఠం సర్కిల్, తదితర ప్రాంతాల్లో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి మీరు స్థానికంగా ఉంటున్నారా, పరిశుభ్రత ఎలా ఉంది, గత నెల రోజుల కిందటి కంటే ఇప్పుడుశుభ్రత బాగుందా అంటూ జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, శానిటేషన్ బాగుందని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. నగర పాలక సంస్థలో 50 డివిజన్లు ఉండగా, ఈ ఏడాది 11.03.26వ తేదీ నుంచి 18.07.26వ తేదీ వరకు అన్ని డివిజన్ లలోనూ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరుగుతోండగా, ఇప్పటివరకు ఒకటి నుంచి 11వ డివిజన్ల వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం జరగగా, ఆయా డివిజన్ లలో శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలోగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ఇంచార్జి ఎంహెచ్ఓ నరసింహులు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు విక్రయాలను అరికట్టాలి -తరచూ మద్యం దుకాణం తనిఖీ చేయాలి

**-ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి -ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కల్తీ కల్లు విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. శనివారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలకు సంబంధించి వేలంపాటలు నిర్వహించి త్వరగా క్లియర్ చేయాలని ఆయన తెలిపారు. దీనికి తోడు కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పరీక్షల నిమిత్తం పంపించాలని ఆదేశించారు. కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, కల్తీ కల్లు విక్రయ దారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయాలని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారులపై కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలు, అనుమానితులను బైండోవర్ చేయాలని, రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని తెలిపారు. ఎక్కువ కేసులు కల్గిన వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరారీలో ఉన్న ముద్దయులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్ర మద్యంపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయమన్నారు. మద్యం దుకాణాలను తరచూ తనిఖీ చేయాలని, మద్యం ఎం ఆర్ పి ధరలకు మాత్రమే విక్రయించాలని, బెల్టు దుకాణాలపై కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆయన హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న తూమకుంట చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదనంతరం వాహనాలు తనిఖీ నిర్వహించి, సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ నందు విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించాలని సూచించారు. రికార్డు లను పరిశీలించి నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ఆయన వెంట డిటిఎఫ్ సిఐ హరికృష్ణ, తూముకుంట చెక్ పోస్ట్ సిఐ ఆదినారాయణ, ఎక్సైజ్ సీఐ ఎన్.లక్ష్మి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి జబ్బులపై నిర్లక్ష్యం వద్దు

**-425 మందికి కంటి వైద్య పరీక్షలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మానవ శరీరంలో కంటి భాగాలు ఎంతో సున్నితమైనవని, వాటి పట్ల జాగ్రత్త వహించాలని బెంగళూరుకు చెందిన శంకర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కార్తికా, ప్రియ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 425 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 210 మందికి శస్త్రచికిత్సలు అవసరమైనట్లు నిర్ధారించారు. వీరందరికీ బెంగళూరులోని శంకర్ నేత్రాలయలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణి తెలిపారు. అనంతరం గత నెలలో ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద వర్గాలను ఆదుకునేందుకు ట్రినిటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినెల ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అవసరమైన వారందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు కంటి చికిత్స బాధితులకు పలు సూచనలు చేశారు. జిఆర్ లాడ్జ్ నిర్వాహకులు రమేష్ హాజరైన వారందరికీ భోధన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు రహంతుల్లా, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సూగూరు సడ్లపల్లిలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రాలు, మేళతాళాల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణాన్ని వీక్షించారు. ఈ ఆలయానికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యం ఉంది. వ్యాసరాయుల మహర్షులచే ప్రతిష్టించబడిన అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతోకాలంగా భక్తుల ఆధ్యాత్మిక కేంద్రముగా నిలిచింది. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు, దాతల సహకారంతో ఇటీవల నూతనంగా నిర్మించారు. సుమారు 48 రోజుల క్రితం ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా అప్పటి నుంచి మండల పూజ మహోత్సవాలు



నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ మండల పూజలలో భాగంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. తిరుమల,తిరుపతి ప్రాంతానికి చెందిన వేద పండితులు వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు చేసి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం పెళ్లి పీటలపై అధిరోహింపజేసి హిందూ సంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ దివ్య దృశ్యం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా ఒక వానరుడు నిలిచింది. కళ్యాణం జరుగుతున్న సమయంలో ఆలయానికి వచ్చిన ఆ కోతి, భక్తుల మధ్య ప్రశాంతంగా కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించడం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఎలాంటి అల్లరి చేయకుండా భక్తులతో కలిసి కళ్యాణాన్ని తిలకించిన ఆ వానరుడిని చూసి భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ అరుదైన దృశ్యాన్ని పలువురు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. అదేవిధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సడ్లపల్లి గ్రామస్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయదుర్గం నియోజకవర్గం బెస్త సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో గల ఆవులదట్ల గ్రామం, బెస్త రామ చంద్ర తోట యందు శనివారం బెస్త సేవా సంఘం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ, ఉపాధ్యక్షులు గంగప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు శంకరయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేవీ రమణ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బెస్త సేవా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, బెస్త వారికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘం స్పందించి ఐకమత్యంగా ఎదుర్కోవాలని, అప్పుడే రాజకీయ పార్టీలు మన జాతిని గుర్తిస్తాయన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమైన గంగమ్మ జాతర, భీష్మ ఏకాదశి, వ్యాస పూర్ణిమ పండుగలను వాడవాడలా జరపాలని పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు, రాయదుర్గం ప్రధాన కార్యదర్శి నరేష్ పులచర్ల, కోశాధికారి మహేష్ కొండాపురం, గౌరవాధ్యక్షులు కమలమ్మ, ఆనంద్, వీరితో పాటు మరో ఐదు మంది ఉపాధ్యక్షులు 5 మంది సహాయ కార్యదర్శులు ఎన్నుకోబడ్డారు. కొత్తగా ఎన్నికైన వారందరికీ జిల్లా కమిటీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసింది. కార్యక్రమంలో రాయదుర్గం పట్టణం, గ్రామీణ వాసులు,కనేకల్, గుమ్మగట్ట, డి.హీరేహాల్ మండలాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుద్దాం

**-ఘనంగా నివాళులర్పించిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహాత్మా జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని వక్తలు పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం తెలుగుదేశం, ఇతర రాజకీయ పార్టీలతో పాటు ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సూగూరు సమీపంలో ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్తగా బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలుగొందారన్నారు. నిరంతరం పేద ప్రజల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలేగా పేర్కొన్నారు. భారతదేశంలో అంటరానితనంగా చూస్తున్న ప్రజలను చదువు అభ్యసించి ప్రతి ఒక్కరికి చదువు అందేలా అప్పటిలోనే విద్యాసంస్థలను ఏర్పాటు చేసి చదువు చెప్పించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అంటూ కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లాడుతూ, కుల వ్యవస్థను ధిక్కరించి, సమ సమాజ స్థాపన ధ్యేయంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సామాజిక తత్వవేత్తగా పేర్కొన్నారు. మహిళా విద్య కోసం కృషి చేసిన గొప్ప విద్యావేత్త పూలే అన్నారు. బడుగు, బలహీనవర్గాల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, మండల, పట్టణ కన్వీనర్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు ఇన్చార్జ్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వార్డు, గ్రామ వివిధ అనుబంధ విభాగాల నాయకులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన: ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శనివారం కనేకల్ మండలంలోని ఎన్. హనుమాపురం గ్రామంలో రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులుతో కలిసి గ్రామీణ నిరుపేదలకు 62 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఇంటి స్థలం లేని అర్హులైన కుటుంబాలకు మహిళల పేరుమీద మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అని అన్నారు. అదే విధంగా, గ్రామంలో శతాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.18 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులను ప్రారంభించాము. జిల్లాకు 52 టీఎంసీల నీటి కేటాయింపుతో పాటు భైరవాణితిప్ప ప్రాజెక్టుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం రైతులకు, ప్రజలకు నీటి భద్రత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. మహిళల సాధికారత కోసం “తల్లికి వందనం” వంటి పథకాలతో పాటు భవిష్యత్తులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయిన్నారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు డ్రైనేజ్, సోక్ పిట్స్ ఏర్పాటు విషయంలో కూడా వీజీ రాంజీ పథకం ద్వారా చర్యలు తీసుకుంటామని తెలియజేశాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ముందస్తుగా గ్రామంలో కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం ఆనందంగా అనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ చంద్ర చౌదరి, ఎంపీటీసీ నరేంద్ర, కన్వీనర్ కోనా రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, ఎమ్మార్వో బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహ, స్థానిక నాయకులు, వెంకటేశ్వర రెడ్డి, బంధువుకు రాజా, లవ్ కుమార్, శంకర్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారులు హెచ్చరించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిపిఐ కాలనీలో తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. కాలనీ పరిధిలో అనుమానిత ఇళ్ళను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సరైన రికార్డులు లేని 35 ద్విచక్ర వాహనాలు, 1ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు అంశాలపై సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం అవగాహన కల్పించారు. ఎలాంటి ఆధారాలు లేని వాహనాలు ఉన్నా, అసాంఘిక కార్యక్రమాలకు వినియోగించే మారణాయుధాలు ఉన్నా అనుమానితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం సాగించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వ్యక్తులైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషనులకు చెందిన ఎస్ఐలు, ఏఎస్ఐలు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేడ్కర్...

**దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి పూలే దంపుతులు కృషి...**

**జ్యోతి రావు పూలే 200వ జయంతి వేడుకలలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమాల సుదర్శనం..**



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మహాత్మా జ్యోతిరావు స్ఫూర్తి గా బాబాసాహెబ్ అంబేడ్కర్ తీసుకొన్నారని, రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించడం జరిగిందని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యమాల సుదర్శనం కొనియాడారు. జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం మదనపల్లి పట్టణంలోని మాలమహానాడు కార్యాలయంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యమాల సుదర్శనం మాట్లాడుతూ భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణె నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారన్నారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది.జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని కులాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మద్యలో మాన్పించన్నారు. భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకోవడం జరిగిందని వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించారు. ఆ రోజుల్లో ఒక అధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారు. పూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు. మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు. మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభంపట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు. అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు. పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా'లి అనేది పూలే మరో గ్రంథం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారనిలి పూలే మహాశయుడు వివరించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు యమాల చంద్రయ్య, గుండా మనోహర్, లక్ష్మిపతి, ఎలక్ట్రిషన్ మోహన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జలధార' ప్రాజెక్టు దేశానికే ఆదర్శం

**జలధార ప్రాజెక్టుకు రూపకల్పన చేసి విజయవంతంగా అమలు చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఘనంగా సన్మానించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన 'జలధార' ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం చిన్నమండెం మండలంలో జరిగిన సూర్య ఘర్ ఉచిత సౌర విద్యుత్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమారులు పాల్గొన్నారు. జలధార ప్రాజెక్టుకు రూపకల్పన చేసి అతి తక్కువ సమయంలో జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు పరిచి అద్భుతమైన ఫలితాలు రావడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మంత్రివర్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నీటి సంరక్షణ కార్యక్రమాల నిమిత్తం నేడు దేశం మొత్తం అన్నమయ్య జిల్లా వైపు చూస్తోందని... ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా యంత్రాంగానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో బేసిన్ ఆధారిత నీటి సంరక్షణ విధానాన్ని అనుసరించి, నదీ పరివాహక ప్రాంతాలను గుర్తించి, మిగులు నీటిని లోటు ప్రాంతాలకు మళ్లించే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 49 ఉప పరివాహక ప్రాంతాల గుర్తింపు, 532 కాస్కేడ్స్ ద్వారా 3082 చెరువుల అనుసంధానం, 962 ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ, ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృత పనులు తదితర చర్యల వల్ల వృథాగా పోయే నీటిని సమర్థంగా వినియోగంలోకి తీసుకు రాగలిగారన్నారు. వేల కోట్ల వ్యయం అవసరమయ్యే భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు బదులుగా, అందుబాటులో ఉన్న వనరులతోనే 3-4 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకు రావడం వల్ల జిల్లాలో భూగర్భ జలాల నీటిమట్టం పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలో లక్షలాది మందికి నీటి లబ్ధి చేకూరిందని, వ్యవసాయం, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు పాడి పరిశ్రమ రంగాల అభివృద్ధికి జలధార ప్రాజెక్ట దోహదపడిందన్నారు. నిన్న ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా ఈ ప్రాజెక్టుపై చర్చించి ప్రశంసించారని చెప్పారు. అదే ప్రాజెక్టును "జలధారా -- జలహారతి" పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. జలధార-జలహారతి ప్రాజెక్టు అధ్యయనం చేయడానికి కేంద్రం నుంచి కూడా ఒక బృందం త్వరలో జిల్లాకు రానున్నట్లు ఈ సందర్భంగా మంత్రివర్యులకు కలెక్టర్ వివరించారు. ఆ దిశగా కేంద్రం కూడా దృష్టి సారించడం మన జిల్లా వాసులకు గర్వకారణం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి' గుట్టురట్టు: నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్..

**రూ. లక్ష విలువైన గంజాయి స్వాధీనం.. జిల్లా అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి వెల్లడి..**



మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి : - మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గంజాయి సరఫరా చేస్తున్న ముఠా గుట్టును తాలూకా పోలీసులు రట్టు చేశారు. ఉల్లిపాయల లోడ్ కింద భారీ ఎత్తున గంజాయిని తరలిస్తున్న పాత కేసులో పరారీలో ఉన్న నలుగురు ముద్దాయిలను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 1,00,000 విలువైన 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి (మదనపల్లి సబ్ డివిజన్ ఇంచార్జి) పర్యవేక్షణలో మదనపల్లె తాలూకా సీఐ కె. కళా వెంకటరమణ తన సిబ్బందితో కలిసి శనివారం బసినికొండ పంచాయతీ పరిధిలోని కనుమలో గంగమ్మ గుడి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పుంగనూరు వైపు నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు దిగి, అనుమానాస్పదంగా నల్లటి కవర్లతో పారిపోవడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.పాత కేసులో పరారీలో ఉన్న నిందితులు: మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్‌లో గతంలో నమోదైన 179 కేజీల గంజాయి స్మగ్లింగ్ కేసు (జతీ.చీశీ.49/2026) లో వీరంతా పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారిలో శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన మల్లెల మహేష్, మల్లెల అమరావతితో పాటు, పుంగనూరు పట్టణానికి చెందిన మల్లెల రాజమ్మ, మల్లెల చంటి ఉన్నారు. నిందితుల నుంచి 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రధానంగా గంజాయి విక్రయించిన మరో నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేసినట్లు అదనపు ఎస్పీ తెలిపారు.

**యువత భవిష్యత్తును చిదిమేస్తే కఠిన చర్యలు:** ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. "జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయాల మీద ఉక్కుపాదం మోపుతున్నాం. ముఖ్యంగా యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. గంజాయి విక్రేతలపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తాం" అని హెచ్చరించారు. జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# అధికార పక్షం చేసే తప్పులపై నోరు మెదపవా షర్మిలమ్మా

**రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయాలి కానీ స్వప్రయోజనాల కోసం కాదు -అన్నా చెల్లి అనుబంధానికే షర్మిలమ్మ కళంకం తెచ్చింది**



ప్రజాభూమి,పులివెందుల

అధికార పక్షం చేసే తప్పులపై నోరు మెదపవా షర్మిలమ్మ, రాజకీయాలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం చేయాలి కానీ స్వప్రయోజనాల కోసం కాదు అన్నా చెల్లెల అనుబంధానికి షర్మిల కళంకం తెచ్చింది అని జగన్ లాంటి అన్న దొరకడం నీకు పూర్వ జన్మ సుకృతమని వైకాపా మాజీ మహిళా కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, హిమాంబి, సలీమా లు అన్నారు. శనివారం వారు వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ నీలాంటి వారం తా ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా , అక్రమ కేసులు పెట్టిన,కుట్రలు ఛేదించుకొని, అన్నింటిని తట్టుకొని జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైయస్.అవినాష్ రెడ్డిఅన్నారు . జిల్లా ప్రజలకు, జిల్లా రైతులకు ఒక ధైర్యం, ఒక భరోసా, ఒక బలం వైఎస్ అవినాష్ రెడ్డి అన్నా రు.నువ్వు కొంగు పట్టుకొని కన్నీళ్లు పెట్టుకుని జిల్లా అంత తిరిగి ఆయన పై బురద చల్లే ప్రయత్నం చేసిన, ఆయన ప్రతిష్ట దిగజార్చాలనే ప్రయత్నం చేసిన ప్రజలు ఎంపీ గా పట్టం కట్టారు, అదీ అవినాష్ రెడ్డి గొప్పతనం అన్నారు. జగన్ అన్న మావిగన్ ఆలోచనను అయిదున్న ర కోట్ల మంది ప్రజలు హర్షిస్తుంటే షర్మిలమ్మ జోక్ అని చెప్పడం విడ్డూరంగా ఉంది అన్నారు.జగన్ చెల్లివి , వైయస్సార్ కూతురువి కాబట్టే నీకు గౌరవం ఇస్తున్నాం, ఇకమీదట జగన్ మోహన్ రెడ్డి మీద అవినాష్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వైయస్సార్ పేరును ఎఫ్ ఐ ఆర్ లో చేర్చిన కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ వైయస్సార్ ను విమర్శించే కూటమి పార్టీ కి మద్దతు ఇవ్వడం నీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. ఇకమీదటైనా షర్మిల నోరు అదుపులో పెట్టుకొని ఉంటే బాగుంటుందని వారు హెచ్చరించారు.

# భారతదేశ మహిళా విద్య పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే



ప్రజాపీభూమి :పీలేరు

భారతదేశ మహిళా విద్య పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి, జాతీయ చేనేత రాష్ట్ర అధికార ప్రతినిధి పోలిశెట్టి సురేంద్ర (సాపల సూరి), ఏపీ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర తెలిపారు. బీసీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పురస్కరించుకుని, శనివారం పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి, పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశ మహిళా విద్య పితామహుడు, ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్ముడిగా జన నిరాజనాలందుకున్న విశిష్టమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలు, ,వివక్షతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపి, వారి హక్కుల కోసం పోరాడిన తీరు అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చెన్నారెడ్డి కాలనీ హరి, వసంతాల రాజ, ప్రభాకర్ రాజు, అబ్బవరం సురేష్, మహిళా నాయకురాలు శివయోగి సుధారాణి, గొల్ల కృష్ణం నాయుడు, విశ్రాంత అధ్యాపకులు రాధాకృష్ణ చంద్రయ్య, భాస్కర్, ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు.. సామాజిక విప్లవకారుడుమహాత్మ జ్యోతిబా పూలే



-జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి

మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- సామాజిక చీకట్లను చీల్చుతూ అక్షర జ్యోతులను వెలిగించిన మహా మనీషి, మహాత్మ జ్యోతిబా పూలే ఆదర్శాలు నేటి సమాజానికి దిక్సూచి అని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, పూలే చిత్రపటానికి అదనపు ఎస్పీ పూలమాల వేసి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... అంటరానితనం, కుల వివక్ష వంటి సామాజిక రుగ్మతలు రాజ్యమేలుతున్న కాలంలో.. కేవలం విద్యతోనే విముక్తి సాధ్యమని నమ్మిన ధీశాలి పూలే అని ప్రశంసించారు. 1848లోనే తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసి, బాలికల కోసం పాఠశాల స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, 1 వ పట్టణ సీఐ రాజారెడ్డి, ఆర్.ఎస్.ఐలు అమరనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొని అంజలి ఘటించారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు ఘనంగా ఆధునికయుగ తథాగతుడు సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలు...

**మహిళల అభ్యున్నతికి పాటుపడిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే...**
**చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి**



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మదనపల్లి దేవతా నగర్ నాలుగవ నెంబర్ రోడ్డులో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడు తున్న ముత్తు ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి ఆధ్వ ర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు చిన్నా రులు. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్పతనాన్ని ఉపన్యాసాల రూపంలో పాటల రూపంలో సూక్తు ల విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవిత రాణి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి పాటుపడిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్కడైతే ఆడపిల్లలు చదువుకుని జ్ఞానం సంపాదించి ఆర్థికంగా ఎదగగలరు ఆ ఇల్లు ఆ కుటుంబం ఆ సమాజం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది అని నమ్మి మొట్టమొదట తన కుటుంబం లో తన భార్య నుండి మొదలవ్వాలని ఉత్తమ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు గావించారు.సావిత్రిబాయి పూలే .. మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లోని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,మహిళలు అన్ని రంగాలలో పాల్గొనే విధంగా అడుగులు వేస్తుంది మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ... ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న అవార్డుతో సత్కరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## "సామజిక న్యాయ విప్లవ జ్యోతి పూలే"



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

సామాజిక న్యాయ విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్న మయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ , ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎర్రగోళ్ల రెడ్డయ్య పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిసి వేదిక ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిసి నాయకులు విజయభాస్కర్,మాట్లాడుతూ సామజిక న్యాయంకోసం కులవివక్షత, అంటరానితనపై బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం, అలుపెరుగని పోరాటాలు చేసి ప్రజలకోసమే తమజీవితాన్ని త్యాగంచేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు అటువంటి మహానుభావులు చేసిన త్యాగాలను నేటి యువతకు తెలుపవలసిన భాద్యత మనపై ఉందన్నారు, ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, గంగయ్య, క్రిష్ణ,డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజశేఖర్, ,మధుబాబు, గోరా,సాదుల్ల, బసయ్య, చంద్రాయుడు,గంగాధర,భాస్కర్ నాయుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావు పూలే

**కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి**



ప్రజా భూమి,కడప సిటీ :

శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతిపూలేపటానికిపూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు, కార్యకర్తలతో విజయ జ్యోతి మాట్లాడుతూ నాటి సమాజ కట్టుబాట్లకు తగినట్లుగా 13 ఏళ్లకేపూలేకు9ఏళ్లసావిత్రిబాయి తో పెళ్లయింది అన్నారు. పూలు సాగు చేసి అమ్మే వ్యాపారం చేస్తున్నందున వారి ఇంటిపేరుపూలేగా స్థిరపడిందన్నారు. ఓసారి స్నేహితుడు ఇంట పెళ్ళికి వెళ్ళినప్పుడు కులంపేరుతోజరిగినఅవమానం జ్యోతిరావు జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు. సంఘసంస్కర్తను,రచయితనుచేసిందన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం, స్త్రీవిద్యనుప్రోత్సహిస్తూ పోరాడారాయన. అణగారిన వర్గాలఅభ్యున్నతికి సత్యశోధక్సమాజం నెలకొల్పారన్నారు. వితంతు పునర్వివాహాలను సమర్థించడంతోపాటు అనాథల కోసం ఆశ్రమాలను స్థాపించారు.గులాంగిరి,తృతీయ రత్న వంటి పూలేరచనలు బహుళపాశ్చర్యంపొంద్తె అన్నారు. పక్షవాతం వచ్చి శరీరం ఒ క పక్క పని చేయకపోయినా ఎడమచేత్తో తన చివరి పుస్తకం సార్వజనిక సత్య ధర్మ ను పట్టుదలతో పూర్తి చేసి 63 ఏళ్లకే తుది శ్వాస విడిచారు జ్యోతిబా. ఆయన కృషికిగుర్తింపుగారెండుతెలుగు రాష్ట్రాల్లోనూ గురుకుల పాఠశాలలకు మహాత్మ జ్యోతిబా పూలే పేరు పెట్టడం విశేషం. నా ముగ్గురు గురువుల్లో ఒకరిగా పూలేను పేర్కొన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్. ధనుంజయకీర్ మహాత్మ జ్యోతిబాపూలే మన సాంఘిక విప్లవపితామహుడు అనే పేరుతో ఆయన జీవిత చరిత్రరచించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు కడప అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య,ఏ.ఐ.సీ.సీ. కో-ఆర్డినేటర్ అబ్దుల్ సత్తార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూరతోటి విజయ్ కుమార్, సుశీల్ కుమార్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మైనుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మెన్ కోటపాటి లక్ష్మయ్య, దాసరి శ్రీనివాసులు, మహమ్మద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాన్ భాష, రఫీఖ్ ఖాన్, రఫీఖ్ ఖాన్ ఎన్.ఆర్.ఐ కమాల్ భాష, జహూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
ఆదివారం 12 ఏప్రిల్ 2026

# మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ..

## మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సామాజిక సంస్కర్త జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు

## మహిళలను ముందడుగు వేయించాలని, చదువు నేర్పించాలని, బాలికలకు మొట్టమొదటగా స్కూల్ ఏర్పాటు చేశారు : స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు దిశగా ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. శనివారం ఉదయం మహాత్మా జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా ,స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ మంత్రి పరసారత్నం తో కలిసి తిరుపతి బాలాజీ కాలేజీ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు అన్నీ మనం ఆచరణలోకి తీసుకుని వచ్చి మనం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ శుభ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి తిరుపతి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే దేశానికి చేసిన సేవలు ఎనలేనివి అని తెలిపారు. వారి జయంతి సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందనీ అని తెలిపారు. ఆయన సంఘ సంస్కర్త, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు దేశవ్యాప్తంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. మొట్టమొదటగా 'మహాత్మా' అని బిరుదు పొందిన ఏకైక వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. మహిళలను ముందడుగు వేయించాలని, చదువు నేర్పించాలని, బాలికలకు మొట్టమొదటగా ఒక స్కూల్ ను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయురాలిగా మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ని అక్కడ నియమించి, ఆమె స్ఫూర్తితో ఎంతో మంది మహిళలకు చదువు నేర్పించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళలను మన ప్రధానమంత్రి మోదీ గారు కూడా గుర్తించి, చట్టసభల్లో 33 శాతం మహిళలకు ఇవ్వాలని,రేపు 16 నుంచి 19 వరకు ప్రత్యేక పార్లమెంట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో ఖచ్చితంగా ప్రధానమంత్రి మహిళలకు రిజర్వేషన్ కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పడం జరిగిందనీ అన్నారు.. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎలక్షన్లలో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించి, చట్టసభల్లో కూడా మోదీ తీసుకున్న నిర్ణయానికి మేమందరం కూడా బలపరుస్తున్నామని వారు తెలిపారని అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చేయడానికి సుముఖంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివగిరి కాలనీలో జనసేన నాయకుల పర్యటన



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ పరిధిలోని శివగిరి కాలనీలో శనివారం జనసేన పార్టీ నాయకులు పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జనసేన నాయకులు సానుకూలంగా స్పందిస్తూ, గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తమ దృష్టికి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి మళ్ళిగుంట మునిశేఖర్ కందాడు పంచాయతీ ఇంచార్జి నాన్నగారి సురేంద్ర బాబు, ఏర్పేడు మండల యువజన అధ్యక్షులు దిలిప్ రాయల్ , మరియు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు జనసైనికులు మరియు కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తిరుచానూరులో బిజెపి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**- వేసవి కాలంలో ప్రజలకు చల్లని సేవలు,మజ్జిగ,మంచి నీరు వంపిణీ**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ (బిజెపి) మరియు (ఎంఆర్ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి ఆధ్వర్యం శనివారం ఉదయం తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద, స్ప్రింగ్స్ హోటల్ సమీపంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ బాను ప్రకాష్ రెడ్డి హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి,మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యం.ఆర్ ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బిజెపి మహిళా నేత పుష్ప రెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు, చల్లని పానీయాలు అందించడం ద్వారా సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి చేపట్టాలని సూచించారు.బిజెపి సీనియర్ నాయకులు అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ పవిత్రమైన శ్రీవారి చెంత సేవ చేస్తున్న బిజెపి నాయకులు,బోర్డు సభ్యులు బాను ప్రకాష్ రెడ్డి చే చలివేంద్రం ప్రారంభం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చలివేంద్రం ద్వారా పాదచారులు, ప్రయాణికులు, స్థానికులకు ఉపశమనం కలుగుతుందని ట్రస్టు చైర్మన్ ముని రామ్ రెడ్డి తెలిపారు. బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎం. పుష్ప రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పార్టీతో కలిసి ఇలాంటి కార్యక్రమాలను ట్రస్టు నిర్వహిస్తుందని, చలివేంద్రాన్ని భక్తులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుభకర్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి,జిల్లా స్థాయి సీనియర్ నాయకులు అవిలాల శ్రీధర్,కాయం హరినాథరెడ్డి,తిరుచానూరు నాయకులు వెంకటేష్,శంకర్ రెడ్డి,నాగరాజు రెడ్డి,భూపాల ఆచారి,ఇంద్రా రెడ్డి,ప్రసాద్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# భూకబ్జాదారుల నుండి మఠం భూములను కాపాడండి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్.

తిరుపతి రూరల్ మండలం అవిలాల పరిధిలోని సర్వే నెంబర్ 13లో ఉన్న హథీరాంజీ మఠం భూములపై భూబకాసురుల కన్ను పడింది. రెవెన్యూ రికార్డుల ప్రకారం మఠం ఆస్తిగా ఉన్న ఈ విలువైన స్థలంలో కొందరు వ్యక్తులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతూ, పగటిపూటే ప్రహరీ గోడలు నిర్మిస్తుండటం స్థానికంగా కలకలం రేపుతోంది. గాంధీపురం సమీపంలో సుమారు కోటిన్నర రూపాయల విలువ చేసే ఈ భూమిని హస్తగతం చేసుకునేందుకు కొందరు అక్రమార్కులు నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలతో పావులు కదుపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కబ్జా పర్వంలో ఒక మాజీ హోంగార్డుతో పాటు మరికొందరు గాంధీపురం వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు ఉన్నత స్థాయి వ్యక్తులు మరియు కూటమి నాయకుల అండదండలు ఉన్నాయని, అధికారుల మద్దతు కూడా తమకే ఉందని చెబుతూ కబ్జాదారులు బరితెగిస్తున్నారని గాంధీపురం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ప్రయత్నించిన స్థానికులను కబ్జాదారులు బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. మఠం భూములను రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఈ వ్యవహారంలో మౌనం వహించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ఆధ్యాత్మిక సంస్థల ఆస్తులు ఇలా బహిరంగంగా కబ్జాలకు గురవుతున్నా, దేవదాయ శాఖ మరియు మఠం అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పుడు ధ్రువపత్రాలతో ప్రభుత్వ రికార్డులను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, సర్వే నెంబర్ 13లోని మఠం భూమిని కాపాడటంతో పాటు, ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# తుమ్మలగుంటలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

- **పూలే చిత్ర పటానికి నివాళులర్పించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి**
- **బీసీ నేతలతో కలసి కేక్ కట్ చేసిన మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి**
- **వైఎస్ఆర్సీపీ బీసీ నేతలకు సత్కారం, జ్ఞాపికలు అందజేత**



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు చిన్నియాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమక్షంలో పూలే చిత్రపటానికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ నేతలు ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బీసీ నాయకులకు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త, సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు జ్యోతీరావుపూలే. ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల విద్య కోసం కృషి చేశారు. తన భార్య సావిత్రిబాయిపూలేతో కలిసి భారతదేశంలో తొలి బాలికల పాఠశాలలను స్థాపించారు. కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన సమాజంలో సమానత్వం ఉండాలని కోరుకున్నారు. ఆయన స్థాపించిన సత్య శోధక్ సమాజ్ ద్వారా సామాజిక అన్యాయాలపై పోరాటం సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్రవైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాన్నారు. బీసీ నేతలకు ఘన సత్కారం...: చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్సీపీ బీసీ సెల్ నేతలందరికీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గం, మండల స్థాయి బీసీ నేతలను గౌరవంగా సన్మానిస్తూ పూలే ఆశయాల సాధనకు కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాలకు చెందిన బీసీ సెల్ నాయకులు, పార్టీ ముఖ్యనేతలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

శనివారం తిరుపతి వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపిన మహాత్ముడు జ్యోతిరావు పూలే రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి. తిరుపతి బాలాజీ కాలనీలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు .వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని బీసీ నాయకుడు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు. శనివారం భారతదేశ సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితనం, వివక్షపై పోరాడి, విద్యా విప్లవం ద్వారా వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా మహిళలు విద్య కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అని అన్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు . బీసీ వర్గాల వారి కోసం మహాత్మజ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకుని బీసీలకు స్థానిక సంస్థల్లో రాజ్యాధికారాన్ని ఇచ్చి ప్రోత్సహించారు మరి అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి బిసి బాంధవ్యులు నారా చంద్రబాబు నాయుడు . అటు మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలు ఆశయ సాధన కోసం అదేవిధంగా ఎన్టీ రామారావు . ఆదర్శాలను పునికి పుచ్చుకుని బిసి వర్గాల వారిని ప్రోత్సహించి అటు చట్టసభల్లోనూ నామినేటెడ్ పదవుల్లోనూ స్థానిక సంస్థల్లోనూ అత్యున్నత స్థానాలను అవకాశం కల్పించి ప్రోత్సహిస్తున్న ఘనత నారా చంద్రబాబునాయుడు గారిది అన్నారు బీసీల కోసం రక్షణ చట్టాన్ని రూపకల్పన చేసి దాన్ని తీసుకువచ్చి బీసీలకు గౌరవాన్ని సమాజంలో గౌరవం కల్పించే బాధ్యతని నారా చంద్రబాబు నాయుడు . ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకురావాలని ప్రయత్నం చేయడాని స్వాగతిస్తున్నామన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మురుగన్ ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి బొడుగు మునిరాజాయాదవ్ తిరుపతిలోని టిడిపి నాయకులు రమేష్ రెడ్డి నాగరాజా ఏర్పేడు మండల పార్టీ నాయకులు కేసినేని సుబ్రహ్మణ్యం పల్లి రాజా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే..

**నాయుడుపేట లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఘన నివాళి!**

**పూలే ఆశయ సాధనే లక్ష్యం.. సామాజిక విప్లవకారుడి జయంతి వేడుకల్లో గర్జించిన కూటమి నాయకులు!**

**అణగారిన వర్గాల గొంతుక పూలే.. జ్యోతిరావు, సావిత్రీబాయి దంపతుల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే విజయశ్రీ!**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

సామాజిక విప్లవకారుడు, బడుగు బలహీన వర్గాల వెలుగు రేఖ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నాయుడుపేట పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతిరావు పూలే మరియు సావిత్రీబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు.

## పూలే బాటలో నడుద్దాం - ఎమ్మెల్యే విజయశ్రీ:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్యాభివృద్ధి కోసం పూలే దంపతులు చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, ఎస్ జె జ్యువలరీ అధినేత పొట్లపూడి రాజేష్, వినుకొండ ధనంజయ, పసల గంగా ప్రసాద్, అవధానం సుధీర్ బాబు, దాసరి నిరంజన్ మరియు భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే అమర్ రహే అంటూ చేసిన నినాదాలతో నాయుడుపేట పట్టణం మారుమోగింది.



# తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైభవంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు:ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి . మాట్లాడుతూ, దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు జ్యోతిరావు పూలే మరియు సావిత్రీబాయి పూలే వేషధారణలో అలరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు మరియు నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ తుడా వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు,మాజీ మంత్రి పరసా రత్నం, భాజపా నాయకుడు జల్లి మధుసూదన్ యాదవ్, జ్యోతిరావు పూలే అభిమాన సంఘాల నాయకులు జిల్లా అధికారులు,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా నలుగురికి కంటి ఆపరేషన్..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:




అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రిచే గతనెల 15వతేదీ అరిగిలవారిపల్లెలో ఉచిత కంటి వైద్య శిబిరం జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్,పానేటి చెంగల్రాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న అరిగిలవారిపల్లెకు చెందిన నలుగురికి శనివారం ఉదయం ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ ) ద్వారా ఉచిత కంటి ఆపరేషన్స్ అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ తిరుపతి వారిచే చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ ఆపరేషన్ చేసిన నలుగురికి విజయవంతంగా ఆపరేషన్ ముగిసింది అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో చాలామందికి కంటి సమస్యలు ఉన్నట్లు తేలాయని, అయితే వివిధ ఆరోగ్య సమస్యలు వలన వారికి ఆపరేషన్ చేయలేకపోయాము అని డాక్టర్ శశికళ తెలిపారు.తమ ఆసుపత్రి ద్వారా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి అందులో భాగంగా కంటి సమస్యలు ఉండి ఆపరేషన్ తప్పనిసరి అని మా పరీక్షలలో తేలితే అలాంటి వారికి కంటి ఆపరేషన్స్ ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా ఉచితం గా చేస్తామన్నారు. చంద్రగిరి మండలం,పనపాకం పంచాయితీ, అరిగిలవారిపల్లె గ్రామ ప్రజలుకు ఉచితంగా కంటి ఆపరేషన్స్ చేసిన తిరుపతికి చెందిన అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామం తరుపున మణియాదవ్,పానేటి చెంగల్రాయులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ఉచిత వైద్య శిబిరం వలన నలుగురుకి మా వల్ల మంచి జరిగింది అంటే దానికన్న సంతోషం మరొకటి లేదని మణియాదవ్,పానేటి చెంగల్రాయులుఅన్నారు.మణి యాదవ్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో అప్పుడప్పుడు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఇందులో ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

# చంద్రగిరిలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి బస్టాండు పరిధిలోని టవర్ క్లాక్ సమీపములో జ్యోతిరావు పూలే ఆశయ సాధనసమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం ఉదయం 10.00 గంటలకు ఘనంగా నిర్వహించారు.జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భరంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే కేవలం ఒక పేరు కాదు, అణగారిన వర్గాల ఆశల కిరణమని, కులం, మతం పేరుతో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొంటూ అట్టడుగు వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. అనంతరం సంగీతం విశ్వనాథం మాట్లాడుతు అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆయన కృషి యనలేనిదని, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో భారతదేశపు మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిండం జరిగిందని తెలిపారు. అలాగే జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు 'సత్యా సోదక్ సమాజ్' ని స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. తదుపరి వెంకట ముని మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని కులవ్యవస్థ, అంటరానితనం, లింగ వివక్ష వంటి వాటిని సమూలంగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. మస్తాన్ మాట్లాడుతూ... జ్యోతి రావు పూలే కుల, మత భేద తారతమ్యాన్ని విడనాడి అందరూ సమానంగా మెలగాలని కోరారు. సమాజంలో మహిళల స్థానం పెరగాలంటే విద్య స్వావలంబన అవసరమని స్పష్టం చేశారు. అణగారిన వర్గాల పట్ల ఉన్న వివక్షను తొలగించేందుకు పూలే చేసిన కృషి అపారమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కేశవులు (బుజ్జి), కాకి మాను ముని రాజా, దొరస్వామి, వెంకటాద్రి, మోహన్ రాజు, ఇందు శేఖర్, ప్రసాద్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల జీవితాల్లో విజ్ఞాన జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలేలిబిబిడాక్టర్ మర్ధాల రవి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట




తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఎల్ ,ఎన్ ,కండ్రిగ ప్రాథమిక పాఠశాల నందు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ,మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు మాట్లాడుతూ భారతదేశంలో బహుజనుల జీవితాల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన మహోన్నత మానవతావాది గొప్ప సంఘసంస్కర్త బాపనోళ్ళకు సవాలుగా బడులు ఏర్పాటు చేసి అజ్ఞాన అంధకారంలో ఉన్న బహుజనలకు అక్షరజ్ఞానం నేర్పించి వారిపాలిట దేవుడైనాడు మహాత్మ జ్యోతిరావు పూలే ముఖ్యంగా శ్రీవిద్యకు ప్రాధాన్యత లేని ఆ అనాగరిక కాలంలో తన సతీమణి సావిత్రిబాయి పూలేని విద్యావంతురాలను చేసి మహిళలకు విద్య నేర్పించి ముందుకు నడిపిన ఘనత పూలేకే దక్కుతుంది కావున మీరందరూ కూడా బాగా చదివి మీ యొక్క జీవితాల్లో కూడా విజ్ఞాన జ్యోతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఆయన కలలగన్న సమాజం కోసం మీరందరూ ముందుకు రావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అనంతరం బొబ్బిలి రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు, భారతదేశ బహుజన సమాజానికి చేసిన సేవ ఎనలేనిదని వారు అన్నారు, ఎన్నో అవమానాలు ఎదుర్కొని బహుజనలను విద్య వైపు చైతన్యపరిచి అభివృద్ధి చేసిన ఘనత ,పూలే దంపతులకు దక్కుతుందని, వారిని ఆదర్శంగా తీసుకుని మీ అందరూ కూడా బాగా అభివృద్ధి చెందాలని తెలిపారు, అనంతరం,ప్రధానోపాధ్యాయులు బత్తినినాయుడు మాట్లాడుతూ ఈనాడు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు చేసిన కృషి వల్ల, విద్యాసంస్థల్లో రాజకీయంలో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని ,కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే ,సదుపాయాలను ఉపయోగించుకుని బాగా చదువుకుని వారి కున్న ఆశలు ,ఆశయాలు నెరవేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



మండల కేంద్రంలోని గౌతమ్ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్లు నారాయణ స్వామి మరియు కుమార్‌లు సంయుక్తంగా కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి. థామస్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, థామస్ నిరంతరం చేస్తున్న సామాజిక సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ముఖ్యంగా కళాత్తూరు, పాతపాలెం, ఒళ్ళూరు గ్రామాలలో వరద విపత్తు సంభవించిన సమయంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. వరద బాధితులైన విద్యార్థులకు, గ్రామస్తులకు థామస్ తో పాటు జనసేన పార్టీ నాయకులు సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ లావణ్య కుమార్, ఐటీ వింగ్ అధ్యక్షులు సురేష్ మరియు జనసైనికులు అందించిన సహాయ సహకారాలను గుర్తుచేసుకున్నారు. ఆపత్కాలంలో పార్టీ తరఫున వారు చేసిన సేవలు అమోఘం అని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక జనసేన నాయకులు సతీష్,విజయ్ కుమార్,చైతన్య,భారత్ సందీప్, సింసన్,హరేష్ ,విక్రమ్, రాజేష్,విజయ్,పాపయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యకు మించిన విప్లవం లేదు...

## మహాత్మ జ్యోతిరావు పూలే



ప్రజాభూమి ప్రతినిధి తొట్టంబేడు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జడ్పీ హైస్కూల్ గుండెలి గుంట తొట్టంబేడు పాఠశాల యందు మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలోని అసమానతులను ఎదిరించి పోరాడి అనగారిని కులాల విద్యాభివృద్ధికి కృషి చేసిన భారతదేశ మొదటి సంఘసంస్కర్త అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య తెలియజేసరి. సమాజంలో పది తరాల పేదరికాన్ని రూపుమాపే శక్తి విద్యకు ఉందని ఆ విద్యను మహాత్మ జ్యోతిరావు గారు పూలే ప్రజలకు అందించి వారిని చైతన్యవంతం చేయడంలో తన వంతు కృషి చేశారని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి చెంచయ్యతెలియజేశారు. ఈ సందర్భంగా సాంఘిక ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు మూడు విశ్వాసాలు ను, పోగొట్టడానికి జీవితాంతం కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారికి భారతరత్న ఇచ్చి గౌరవించాలని, అలాంటి మహనీయులను దేశం గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, భాస్కరయ్య ,ఢిల్లీ బాబు, రమేష్ రెడ్డి, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిరియాల బాబా గౌసియా ఆశ్రమం విచ్చేసిన హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



విచ్చేసిన ప్రముఖులను సన్మానించి పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ , శనివారం మిరియాల బాబా గౌసియా ఆశ్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసు రాజు, హై కోర్టు న్యాయవాది షేక్ బాజీ, బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ మైనారిటీ అధ్యక్షులు ఎస్ మస్తాన్ విచ్చేసారు. వారిని ఆశ్రమ పీఠాధిపతి ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ, ఆశ్రమ ట్రస్టీలు ఘనంగా స్వాగతం పలికారు, పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ ప్రత్యేక ఫాతెహా నిర్వహించి వారిని ఆశీర్వదించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. విచ్చేసిన ప్రముఖులు ఆశ్రమాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నందుకు పీఠాధిపతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మషాయక్ అసోసియేషన్ రేణిగుంట అధ్యక్షులు రైటర్ మహబూబ్ బాషా, ఆశ్రమ శిష్యబృందం సత్తార్ ఖాదరీ, జిలానీ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలేకు ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూగూరు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు పోతురాజు ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోతురాజు ప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, మహిళా విద్య కోసం పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా డివిజనల్ చైర్మన్ నంద కుమార్, వర్కింగ్ చైర్మన్ దేవాంగం శంకరప్ప, కార్యనిర్వహణ కార్యదర్శి శివన్న, సభ్యులు రవికుమార్, ముని రంగప్ప, టీవీ రమణ, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిటీ పరిసరాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన శ్రీ సిటీ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా, తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎల్. సుబ్బారాయుడు గారి ఆదేశాల మేరకు శ్రీ సిటీ డి.ఎస్.పి శ్రీ బీవీ శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో శ్రీ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రియాంక , పోలీస్ సిబ్బంది అందరూ శనివారం ఉదయం శ్రీ సిటీలోని చెంగాంబక్కం గ్రామంలో ల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సోదాలు చేసినారు. ఇందులో సుమారు 150 మందిని మరియు 10 వాహనాలను తనిఖీలు చేసినారు. శ్రీ సిటీ డి.ఎస్.పి దీఎ శ్రీనివాసులు వారు అక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజలకు గంజాయి, రోడ్డు భద్రత, మహిళపై నేరాలు, బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉన్నదని అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ గారు ప్రజలకు తగిన సూచనలు హెచ్చరికలు చేయడం జరిగింది.



# అన్న క్యాంటీన్‌లో ఎమ్మెల్యే విజయశ్రీ 'మెరుపు' తనిఖీ.. ఆహారం నాణ్యతగా లేకుంటే సహించేది లేదు!

**పేదవాడ ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం ఉండాల్సిందే.. అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే సీరియస్! క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పర్యవేక్షణ.. పారిశుధ్యం, నిర్వహణలో అలసత్వంపై విజయశ్రీ ఆగ్రహం!**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ శనివారం నాయుడు పేటలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా లేదా అన్న కోణంలో ఆమె స్వయంగా క్యాంటీన్ ప్రాంగణమంతా కలియదిరిగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంటశాలలోని పారిశుధ్యాన్ని, ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. పేదలకు అందించే భోజనం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వడ్డనలో జాప్యం జరిగినా, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న సామాన్య ప్రజల వద్దకు వెళ్లి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. "ప్రతి పేదవాడికి కడుపునిండా గౌరవప్రదమైన భోజనం అందించడమే మన ప్రభుత్వ ఉద్దేశ్యం" అని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఈ ఆకస్మిక తనిఖీతో అప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించే విజయశ్రీ పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రగిరిలో క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి



చంద్రగిరిలో ఈనెల 15వ తేదీన రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించబోయే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని తో కలిసి పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిలిచి పోయిన ఈ క్రీడా వికాస కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ నిధులు మంజూరు చేసి తక్కువ సమయంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో హాకీ కోర్టు, బాల్ బ్యాడ్మింటన్, ఖో ఖో, కబడ్డీ, ఫుట్‌బాల్ మరియు బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులకు సాధనకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం, అధికారులతో కలిసి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిభా ఫులే – చీర్ల కిరణ్**

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.



మహాత్మ జ్యోతిభా ఫులే 199 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సిపిఎస్. ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ ఆయన విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీర్ల కిరణ్ మీడియా తో మాట్లాడుతూ విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయుడని, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిభా ఫులే ని, భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, సామాజిక సంస్కర్త, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయులు అని, ప్రస్తుతం ఉన్న యువత ఆయనను ఆదర్శంగా తీసుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, పాపయ్య, కూరపాటి వెంకటేష్, భార్గవ్, హేమాద్రి, ఉత్తరకుమారి, రాధ, సోము, దినేష్, ముని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిభా ఫులే ఘనంగా నివాళులు అర్పించారు.

# మెరిసిన చిన్నారి ఖ్యాతి జాన్విహా: అరుదైన ప్రతిభకు దక్కిన ప్రథమ బహుమతి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



కోట మండలం విద్యానగర్‌లోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రాంగణం గ్రాడ్యువేషన్ డే వేడుకలతో సందడిగా మారింది. విద్యార్థుల కేరింతలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించి ప్రత్యేకంగా నిలిచింది ఎల్‌కేజీ చదువుతున్న చిరుత ప్రాయపు చిన్నారి పాముల ఖ్యాతి జాన్విహా. కేవలం ఆటపాటల్లోనే కాకుండా చదువులో, తెలివితేటల్లో తన వయసును మించిన పరిణతిని కనబరుస్తూ ఈ చిన్నారి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖులు డాక్టర్ ఎస్.కె. జిలాని భాష మరియు పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఖ్యాతి జాన్విహా ఈ విశిష్ట పురస్కారాన్ని అందుకోవడం విశేషం. వేదికపై అతిథుల నుంచి బహుమతి అందుకుంటున్న సమయంలో ఆ చిన్నారి ముఖంలో కనిపించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఇంత చిన్న వయసులోనే చదువు పట్ల ఇంతటి ఆసక్తి, అద్భుతమైన తెలివితేటలు కలిగి ఉండటం అభినందనీయమని కొనియాడారు. కేవలం విద్యా విషయాల్లోనే కాకుండా ప్రతి పనిలోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అందరినీ మురిపిస్తున్న ఈ చిన్నారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పెద్దలు మనసారా ఆశీర్వదించారు. అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులు చిన్నారి జాన్విహా సాధించిన ఈ విజయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అందరికీ అందుబాటులో ఉంటూ.... ఆదర్శ పాలన అందిస్తున్నాను.

- కార్యకర్తల ఆర్థిక పురోభివృద్ధికి టిడిపి ప్రత్యేక ప్రణాళిక
- ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఆత్మీయ సమావేశాలు.
- 15న మంత్రి నారా లోకేష్ చంద్రగిరి పర్యటనను విజయవంతం చేయండి



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ..... ప్రజలకు ఆదర్శ పాలన అందిస్తూ, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని ) అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ద్వి శతాబ్ది జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలేనని కొనియాడారు. అనంతరం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యే అయినప్పటికీ.... మీ టిడిపి కుటుంబ సభ్యుడనే, మీ అందరిలో నేను ఒక్కడిగా.... మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆర్థిక పురోభివృద్ధి కోసం టిడిపి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా సహకరించాలన్నారు. రెండేళ్లలో ప్రభుత్వం సూపర్ హిట్గా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి, సంక్షేమంపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం, ప్రజలకు తెలియజేయాలన్నారు గతంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మరో మూడు దశాబ్దాలు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన పాలన అందిద్దామన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం వితంతు, వికలాంగు పింఛన్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, పక్కా గృహాలు మంజూరు చేయిస్తారన్నారు. ఆత్మీయ సమావేశాలలో కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎం తిరుమలరెడ్డి, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎం చిన్నబాబు, మాజీ ఎంపీపీలు డి బిందు మాధవి, టీ కేశవుల నాయుడు, ఈతమాకుల ఉమాపతి నాయుడు, ఆరి లీలా మోహన్ నాయుడు. నీలకంఠ చౌదరి, పూజారి సుబ్రహ్మణ్యం గారు, మధుసూదన్ రెడ్డి, మోహన్ యాదవ్, కే నరసింహారెడ్డి, కమలాకర్ రెడ్డి, రాఘవేంద్ర నాయుడు, మురళి నాయుడు, గిరి నాయుడు, ఎం చిరంజీవి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ చంద్రగిరి పర్యటనను విజయవంతం చేయండి.

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 15న చంద్రగిరిలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలోని ప్రభుత్వ పాలన పాఠశాలలో నిర్మించిన స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం, నూతన ఎంపీడీవో కార్యాలయం, అన్న క్యాంటీన్లను మంత్రి నారా లోకేష్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# రాయలసీమకు అసలైన ద్రోహి చంద్రబాబు

రామగోపాల్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు

జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదు

వైయస్సార్, జగన్ మోహన్ రెడ్డి వలనే సీమ సస్యశ్యామలంగా మారింది -వైకాపా నాయకులు




ప్రజాభూమి,పులివెందుల

రాయలసీమ అసలైన ద్రోహి చంద్రబాబు నాయుడు అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డిల వలనే రాయలసీమ సస్యశ్యామలంగా మారిందని, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి రామగోపాల్ రెడ్డికి లేదని మాజీ చైర్మన్ ఓతూరు రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వా మి, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్, దేరంగుల చంద్రమౌళి, దాసరి ఈశ్వరయ్య, చెన్నూరు కార్తీక్, భాస్కర్ రెడ్డి, కనక లు అన్నారు. శనివారం పట్టణంలోనిపాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్, జి ఎన్ ఎస్ ఎస్, ఎస్ ఆర్ బి సి వెలుగొండఅన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు వైయస్సార్ కుటుంబ పాలన లోనే పురుడు పోసుకున్నాయి అన్నారు. సిబిఆర్ సామర్థ్యాన్ని 20 టీఎంసి లకు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే భగీరథ ప్రాజెక్టు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను త్రుంగలో తొక్కిన ఘనత చంద్రబాబుదే అన్నారు. ఇవన్నీ వాస్తవాలు తెలుసుకోకుండా జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుంది అని హితవు పలికారు. ఈరోజు ఎక్కడ చూసినా చెరువులు, వాగులు, వంకలు, నీళ్లతో నిండి ఉండాయి అంటే అవి వైయస్ రాజశేఖర్ రెడ్డి, పుణ్యమే అన్నారు.

# జిల్లా లక్ష్య సాధనలో బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రథమ స్థానం - బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి నారిశెట్టి సుప్రజ.



ప్రజాభూమి పోరుమామిళ్ల :

వ్యవసాయ మార్కెట్ కమిటి బద్వేలు ,2025-26 ఆర్థిక సంవత్సరమునకు శ్రీయుత మార్కెటింగ్ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు వారు మార్కెట్ ఫీజు రూ. 2.05 కోట్లు లక్ష్యంగా ఇవ్వగా కమిటి మరియు సిబ్బంది సహకారంతో రూ. 2.21 కోట్లు వసూలు చేసి జిల్లా లక్ష్య సాధనలో మొదటి స్థానం సంపాదించడమైనది. ఇందుకు సహకరించిన బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మకి మరియు బద్వేల్ టిడిపి ఇంచార్జి రితీష్ రెడ్డి కి కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు.

# డా. పైడి అంకయ్య కి అంతర్జాతీయ గౌరవం..!




ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

సమాజ సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య కి అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. వరల్డ్ ఎక్స్ లెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వారు ఆయనకు ప్రతిష్టాత్మకమైన " సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ " పురస్కారాన్ని అందజేశారు. డా. అంకయ్య సమాజ సేవలో చూపిన అసాధారణ ప్రతిభ, అంకితభావం, నిబద్ధత మరియు ప్రభావవంతమైన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ముఖ్యంగా విద్యా రంగం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సమాజానికి చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ డా. పైడి అంకయ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కృషి ఇప్పటికే జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందడం విశేషంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డా. పైడి అంకయ్యకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆదర్శప్రాయం-జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన సంఘ సంస్కర్త సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో శనివారం తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు సామాజిక ఉద్యమానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. జ్యోతిరావు పూలే భారతీయులంతా ఒకటే అని, సమాజంలో అసమానతలకు రూపు మాపి ప్రతి ఒక్కరూ సమానమే అనే భావనకు అద్యుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మానవుడికి విద్య జ్ఞాన జ్యోతిలాంటిదని మహత్మ జ్యోతిరావు పూలే విశ్వసించేవారన్నారు. ఆయన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అచారించాల్సిన అవసరం ఉందన్నారు. 19వ శతాబ్దంలో ఫ్రెంచ్ ఉద్యమంలో పాల్గొని పేదబడుగు బలహీన వర్గాల కోసం అహర్నిసలు పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు సాదికారత దిశగా కృషి చేసిన మహానీయుడు జ్యోతిరావు పూలే అని కలెక్టర్ అన్నారు. గాంధీజీ కంటే ముందే మహాత్మా అని బిరుదు పొందడం ఆమన దార్శనీకతకు నిదర్శనం అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిసలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

# మహిళల ఆర్థిక స్వాలంభనకు స్వయం ఉపాధి కీలకం..

-రైజ్ శిక్షణ వర్క్ షాప్ ద్వారా మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలన్నదే లక్ష్యం.. : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మహిళల ఆర్థిక స్వాలంభన సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు కీలక పాత్ర వహిస్తాయని రైజ్ సెంటర్ ద్వారా మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ ఉపాధి అవకాశాలపై వర్క్ షాప్లను నిర్వహించి ప్రతి మహిళాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రైజ్. శిక్షణ కేంద్రంలో సోలార్ ఫోటోవాల్టిక్ టెక్నిషన్ శిక్షణ పొందిన 28 మంది మహిళలకు టూల్ కిట్లు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం 50 మంది మహిళలకు తేనేటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైజ్ సెంటర్ ద్వారా మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధిగా మార్చుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, సహాయక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అడుగులు వేయాలన్నారు. మహిళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గాలుగా మార్చుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యూనిట్లు ప్రారంభించాలన్నారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్న వాసవ్య మహిళా మండలి గోకుల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థల ప్రతినిధులను అభినందిస్తున్నానన్నారు. మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ట్యాంజోర్ పెయింటింగ్ శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ప్రతిభను ప్రత్యేకంగా దార్శినీకత ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆరడీఏ పీడీ ఎఎస్వీ నాంచారరావు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు కీర్తి, గోకుల్ ఎంటర్ ప్రైజెస్ డైరెక్టర్ వడ్డీ సంతోషిలక్ష్మి, మహేష్, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సహం అవసరం..

అవకాశాలను అందిపుచ్చుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించాలి..

కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ కు ఊపు -జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించేందుకు కృషి చేయాలని వాటర్ స్పోర్ట్స్ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. వాటర్ స్పోర్ట్స్ లో యువతను ప్రోత్సహించేందుకు జిల్లా క్రీడా సంస్థ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ పోటీలను శనివారం జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానదీ తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ యువక్రీడాకారులలో మాతన ఉత్సహాన్ని నింపడంతో పాటు పర్యాటకులకు వినోదాన్ని అందించడం అభిందనీయమన్నారు. వినోదంతో కూడిన సాహస క్రీడాలపై యువతలో అశక్తి పెంచేందుకు వాటర్ స్పోర్ట్స్ ఎంతో దోహదపడుతాయన్నారు. జెట్ స్కీయింగ్, బనానా రైడ్స్, కయాకింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్ లో పాల్గొనడంతో పాటు పోటీలను నిక్షించేందుకు సందర్శకులు భారీగా తరలిరావడం శుభపరిణామమన్నారు. చిరువ్యాపారస్తులకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందన్నారు. వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం ఇవ్వనుందని అయితే పర్యావరణ పరిరక్షణ, నదీ నీటి కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వాటర్ స్పోర్ట్స్ కార్యకలాపాలను ప్రవేశపెట్టి. ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. శాప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నదీ తీర ప్రాంతాలలో జల క్రీడలు నిర్వహించేందుకు అనసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. జల క్రీడలలో రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోటీలలో 276 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని క్రీడా కోర్సులు మేనేజర్లు విజయవంతంగా పోటీలను నిర్వహించడంలో భాగస్వామం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, కయాకింగ్ కనోయంగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్ నాయుడు, చైర్మన్ ప్రదీప్నాయుడు, జిల్లా అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి కనకరావు, రోయింగ్ జసోసియేషన్ అధ్యక్షులు కాశాని తరుణ్, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు :

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వెదురు కుప్పం మండలం వీణా కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వెదురు కుప్పం కార్యాలయంలోని ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు

# సామాజిక విప్లవ జ్యోతి పూలే - జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

దాదాపు 200 సంవత్సరాల క్రితమే సమాజంలోని అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం కృషి చేసి సమ సమాజ స్థాపనకు పాటుపడిన జ్యోతిబాపూలే భావితరాలకు ఆదర్శంగా నిలిచిపోతారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు, శనివారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలోపూలే 200 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు మునుపు జాయింట్ కలెక్టర్ పి.సి.ఆర్ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్లో జరిగిన వేడుకలలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రెసిడెంట్ షణ్ముఖ రెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ చైర్మన్ షణ్ముగం, బీసీ అధికారి రబ్బానీ భాష తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అప్పటి సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, మూఢనమ్మకాలు రూపు మాపడడానికి విశేష కృషి చేసిన ఘనత పూలే కే దక్కుతుందన్నారు. అదేవిధంగా 1848 వ సంవత్సరంలో దేశంలో మొదటిసారి బాలికల పాఠశాలను తన సతీమణి సావిత్రిబాయి తో కలిసి ఏర్పాటుచేసి మహిళ విద్యకు జీవం పోశారని కొనియాడారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఆనాటి పరిస్థితులపై పోరాటం చేసి సఫలీకృతులయ్యారని తెలిపారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా పూలేను తన గురువుగా ప్రకటించుకొని ఆయన బాటలో నడిచారని తెలిపారు. అంతటి గొప్ప మహనీయున్ని భావితరాలు గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోవన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శణ్ముగ రెడ్డి , టీడీపీ జిల్లా కార్యదర్శి సునీల్ చౌదరి, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి బీసీ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి షణ్ముగం వడ్డెర సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు , విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దయాకర్ , బీసీ నాయకులు , శివకుమార్ ప్రసాద్, గోపి హేమావతి లావణ్య , సుమిత్ర కుసుమ మునస్వామి వెంకటేష్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య



ఆదివారం 12 ఏప్రిల్ 2026


# అణగారిన వర్గాల ఆశాజ్యోతి... సామాజిక అసమానతలును ఛేదించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### కుల వ్యవస్థ నిర్మూలన.. స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడు- ఎమ్మెల్యే షాజహాన్ భాష

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి





అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక అసమానతలును రూపుమాపేందుకు జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ భాష, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, ప్రతినిధులు పూలమాలలు పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ..... మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త, విద్యా సంచాలకుడు మరియు సమానత్వ పోరాట యోధుడన్నారు. ఆయన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైందని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అలాగే 1848లో భారతదేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు నూతన దిశను చూపారని చెప్పారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అపోహలు, భయాలను తట్టుకుని ముందుకు సాగడం ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. వితంతువుల పునర్వివాహం, వితంతువుల విద్య, వారి గౌరవప్రదమైన జీవనం కోసం తీసుకున్న చర్యలు ఆ కాలంలో విప్లవాత్మక సంస్కరణలుగా నిలిచాయని పేర్కొన్నారు. భర్త మరణించిన మహిళలు జీవితాంతం బాధల్లోనే ఉండాలని భావించిన సమాజంలో, వారికి కొత్త జీవితం ఇవ్వాలని పూలే చేసిన ప్రయత్నాలు ఎంతో గొప్పవని వివరించారు.అలాగే అంటరానితనం అనే సామాజిక రుగ్మత నిర్మూలించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అపూర్వమని చెప్పారు. కులవివక్ష వంటి సమస్యలు సమాజాన్ని విభజించే ప్రమాదకర అంశాలని గుర్తించి, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన పునాది వేశారని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం సమానంగా జీవించే హక్కు కలిగి ఉందనే సందేశాన్ని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ... కుల వ్యవస్థ నిర్మూలన.. స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడన్నారు. విద్య సమాజ అభివృద్ధికి ప్రధాన ఆయుధమని పూలే విశ్వసించారని, ప్రతి ఒక్కరు విద్యను పొందేలా చేయడం ద్వారా సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నిరూపించారని పేర్కొన్నారు. అప్పటి ప్రతికూల పరిస్థితుల్లో విద్య కోసం పోరాడటం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి విలువలను సమాజంలో మరింతగా వ్యాప్తి చేయాలని కోరారు. వారి ఆశయాలు ప్రతి తరానికి మార్గదర్శకమని, వాటిని కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎం.ప్రవీణ్ తాజ్, జంగం కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన, పాలయకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, బీసీ సంఘం నాయకులు బోడెం రాజశేఖర్, గంగులప్ప, సుబ్రహ్మణ్యం, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముగ్గురు అరెస్ట్-వివరాలు వెల్లడించిన డిఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి,పులివెందుల





ఈనెల 8న పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో జగదీష్ అనే వ్యక్తిపై హత్యాయత్నం ప్రయత్నించిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు డి. ఎస్. పి మురళి నాయక్ తెలిపారు.శనివారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ శ్రీరామ్ ఎస్ఐలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన జగదీష్,తిరుపాల్ మధ్య గత రెండు సంవత్సరాల క్రితం అరటి వ్యాపారంలో ఘర్షణ చోటు చేసుకుందని, జగదీష్ పై తిరుపాల్ దాడి చేయడంతో జగదీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. అయితే రాజకీయ నాయకుల జోక్యంతో జగదీష్ ఫిర్యాదు వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 8న మద్యం షాపు వద్ద జగదీష్ తిరుపాలు ఘర్షణ పడ్డారన్నారు. దీంతో తిరుపాల్,శ్రీనివాసులు, విక్రమ్, తరుణ్ (చిన్న) మరి కొంతమందితో కలిసి పాత బస్టాండ్ వద్ద ఉన్న జగదీష్ పై విచక్షణారహితంగా దాడికి పాల్పడడం తో జగదీష్ కు గాయాలయ్యాయి అన్నారు ఈ విషయం తెలుసుకున్న సీఐ శ్రీరామ్, ఎస్సైలు తిమోతి, మధుసూదన్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన జగదీష్ ను ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించి జగదీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. శనివారం పాత విద్యుత్ కార్యాలయం వద్ద తిరుపాలు, అరిగెల విక్రం, కటిక శ్రీనివాసులను సీఐ శ్రీరామ్ అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పరారీలో ఉన్న తరుణ్ అనే వ్యక్తిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామ న్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టు ముందు హాజరు పరచడం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఐలు తిమోతి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**హత్యాయత్నం కేసు.....సీన్ రీ-కన్స్ట్రక్షన్**

పులివెందుల పట్టణంలో ఈ నెల 8వ తేదీ జరిగిన హత్యాయత్నం కేసుకు సంబంధించి శనివారం సీఐ శ్రీరామ్ పాత బస్టాండ్ వద్ద సీన్ రీ-కన్స్ట్రక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు నిందితులను ఘర్షణ జరిగిన ప్రాంతానికి తీసుకొచ్చి దాడి ఎలా జరిగింది అని వివరాలను సేకరించారు. ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అసెంబ్లీ షఫీ నాయక్

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఎండి షఫీ నాయక్ అన్నారు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మహిళల విద్య కై ఎంతో కృషిచేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని సత్యశోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు మూఢనమ్మకాలను పటాపంచలు చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే ని ఆయన చూపిన మార్గంలోనే నేడు యువత నడవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమల మదన మోహన్ లక్కిరెడ్డిపల్లి మండల మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి దళిత వేదిక నాయకులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు కావలి ఆంజనేయులు బిజెపి నాయకుల కృష్ణ ఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గంగాధర తదితరులు పాల్గొన్నారు

## పూలే ఆశయ సాధనే లక్ష్యం: జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



సమాజంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, దళిత బహుజనుల హక్కుల కోసం, మహిళా విద్యాభి వృద్ధి కోసం పూలే చేసిన విశేష కృషిని, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. కుల వివక్ష లేని సమానత్వ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పూలే అని కీర్తించారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో పేద ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

## అణగారిన వర్గాల ఆశా కిరణం మహాత్మా జ్యోతిరావు పూలే

### ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల

మహాత్మా జ్యోతిరావు పూలే కేవలం ఒక పేరు కాదు, అణగారిన వర్గాల ఆశా కిరణం అని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షు డు పార్నపల్లి కిషోర్,అంబకపల్లె నారాయణస్వామి లు అన్నారు. శనివారం పట్టణం లోని పాత ఎమ్మెల్యే కార్యాలయం లో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన జయంతి సందర్భంగా పూలే జీవితం, పోరా టం, సమాజానికి అందించిన సందేశం నేటికీ ఆచరణీయం అన్నారు. ఆయన కులవ్యవస్థకే సవాల్ విసిరిన మహనీ యుడు అని తెలిపారు. విద్యతో సమాజాన్ని మార్చిన మహాత్ముడు అని సమానత్వానికి బీజం వేసిన యోధుడు పూలే అన్నారు. ఆయన ఒక వ్యక్తి కాదుఒక ఉద్యమం అని, పూలే ప్రేరణ ఏప్పటికీ చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు. పూలే సాధార ణ రైతు కుటుంబంలో పుట్టి అసాధారణమైన ఆలోచనల తో ఎదిగారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రసూల్, చంద్రమౌ ళి, సోపాల వీర, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కనక, దాసరి ఈశ్వరయ్య, కొంగనపల్లి విజయ్ కుమార్, చెన్నూరు కార్తీక్, సుంకర రవికుమార్, శ్రీరాములు, భాస్కర్ రెడ్డి, సంపత్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి

### - ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి- ఎస్సై.తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై.తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై.తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే ఆశయాలే మార్గదర్శి

### - జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



భారతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ నివాళు లర్పించారు. స్థానిక పట్టణంలోని ఆయన కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం పూలే అని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని పూలే చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నారాయణ, కృష్ణ మోహన్, గంగన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# తొండూరు రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

ప్రజా భూమి తొండూరు :



పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో తొండూరు మండలానికి చెందిన రౌడీ షీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సి ఐ సీతారామ్ రెడ్డి, తొండూరు ఎస్సై ఘన మద్దిలేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రౌడీ షీటర్లకు చట్టాన్ని గౌరవించాలని, నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, తమ ప్రవర్తన మార్చుకుని సాధారణ జీవితం గడపాలని అవగాహన కల్పించారు. పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం కట్టుబడి ఉన్నారని, ఎవరైనా చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

# మంత్రి సవితమ్మ దంపతులకు ఒంటిమిట్ట ఆలయ అర్చకుల ఆశీర్వచనం



ప్రజాభూమి, ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు. టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు సూచనల మేరకు, శుక్రవారం విజయవాడలోని మంత్రి నివాసంలో ఈ కార్యక్రమం జరిగిందని ఒంటిమిట్ట సీనియర్ టిడిపి నాయకుడు బొబ్బిలి రాయుడు ఒంటిమిట్టలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.లక్షలాది మంది భక్తులు వచ్చినా, అన్ని శాఖల సమన్వయంతో రవాణా, తాగునీరు, భద్రత వంటి ఏర్పాట్లను పకడ్బందీగా పర్యవేక్షించినందుకు నాయకులు మంత్రిని కొనియాడారు. ఇదే సమయంలో ఆలయ అభివృద్ధి, రహదారుల మెరుగుదలపై విన్నవించగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి, శ్రీనివాసరాజు, బొబ్బిలి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్




ప్రజాభూమి, సిద్ధవటం: స్థానిక బ్రాహ్మణ వీధిలోని శ్రీ సాయి హైస్కూల్లో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను మండల తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు ప్రారంభించి, విద్యార్థులు రూపొందించిన 120 ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, జ్ఞాపకశక్తిని వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయులను అభినందించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ఎంతో పట్టుదలతో ప్రాజెక్టులు చేయడం గర్వకారణమన్నారు. స్కూల్ కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగంపల్లిలో ఘనంగా నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ నడివీధి గంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. జాతరలో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు నరసింహ మాట్లాడుతూ.. శనివారం జాతరను పురస్కరించుకుని గణపతి పూజ, కుంకుమార్చన, అభిషేకాలు మరియు అలంకరణ వంటి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## సిద్ధవటం మండలంలో నిప్పులు కురుస్తున్న ఎండలు.. అల్లాడుతున్న చిరు వ్యాపారులు!



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలో గత కొద్దిరోజులుగా ఎండల తీవ్రత విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలతో పాటు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గ్రామల వీధులలో తిరుగుతూ పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే వృద్ధులు, మహిళల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఎండ వేడిని తట్టుకోలేక వ్యాపారులు చెట్ల నీడన సేద తీరుతున్నారు. తీవ్రమైన ఎండల వల్ల గ్రామాలలోని ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాకపోవడంతో వ్యాపారాలు సాగక పూట గడవడం కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొంతు చించుకుని అరిచినా కొనేవారు లేక, తెచ్చిన వస్తువులు అమ్ముడుపోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చిరు వ్యాపారులు వాపోతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### -కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్



ప్రజాభూమి సిద్ధవటం: పచ్చదనాన్ని పెంచడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడుకోగలమని కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సిద్ధవటం మండలంలోని రాజీవ్ స్మృతి వనంలో ఆయన మాట్లాడుతూ.. నర్సరీ ద్వారా ఎర్రచందనం, శ్రీగంధం, ఉసిరి, జామ, వేప వంటి వివిధ రకాల మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మొక్కలు కావాల్సిన రైతులు తమ భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు, అలాగే సాధారణ వ్యక్తులు తమ ఆధార్ కార్డులు చూపి మొక్కలు పొందవచ్చని సూచించారు. అటవీ ప్రాంతాల్లో పచ్చదనం పెరిగేలా అందరూ సహకరించాలని, ముఖ్యంగా అడవుల్లో కొండలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కోమటివాణి చెరువుకు మహర్దశ... లక్షలు వెచ్చించి పిచ్చి మొక్కలను తొలగింపు... ఎమ్మెల్యే షాజహాన్ బాషా..



మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- మదనపల్లి పట్టణంలో నడిబొడ్డున ఉన్న కోమటి వాని చెరువును లక్షల రూపాయలు ఖర్చు చేసి వారం రోజులుగా పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు... నేడు ఎమ్మెల్యే షాజహాన్ భాష కోమటిమల చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం జెసిబి లతో నిర్వహిస్తూ లక్షల రూపాయలు మున్సిపల్ నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని. మదనపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనిలో భాగంగా కోమటివల్ చెరువు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలో చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేసి బోటింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నవీన్ చౌదరి, కమలామరీ కృష్ణ, మల్లికార్జున్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, ఏప్రిల్ 12, 2026




# సిలిండర్ బ్లాక్ దందా.. అధికారుల చోద్యం

**మచిలీపట్నంలో గ్యాస్ ఏజెంట్లు, దళారుల మాయాజాలం**
**ఒక్కో సిలిండర్ రూ. 4 వేలు..**
**సామాన్యుల నెత్తిన గుదిబండ**
**ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం.. అంతా 'మామూలేనా'?**

మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి): బందరు పట్టణంలో గ్యాస్ సిలిండర్ల దందా అడ్డూఅదుపూ లేకుండా సాగుతోంది. కృత్రిమ కొరతను సృష్టించి, సామాన్యుల అవసరాలను పెట్టుబడిగా మార్చుకుంటున్న గ్యాస్ ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. గ్యాస్ సప్లై చేసే బాయ్ దగ్గర నుండి ఆఫీసులో పనిచేసే ఉద్యోగుల వరకు అందరూ ఒక్కటై ఈ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తుండటం విస్మయానికి గురిచేస్తోంది. కొరత వెనుక 'క్యాష్' మ్యాజిక్:సాధారణ వినియోగదారులు బుక్ చేసుకుంటే వారాల తరబడి 'నో స్టాక్' అని బోర్డులు తిప్పే డీలర్లు, అదే బ్లాక్ మార్కెట్‌లో అడిగినంత ఇస్తే నిమిషాల్లో సిలిండర్లను సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో సిలిండర్ ధరను అక్షరాలా రూ. 4,000 వరకు విక్రయిస్తూ సామాన్యుల రక్తాన్ని జుర్రుకుంటున్నారు. గృహ అవసరాలకు వాడాల్సిన సిలిండర్లను దొడ్డిదారిన వ్యాపార సంస్థలకు తరలిస్తూ, కంపెనీ ఉద్యోగులే ఈ దందాలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఎవరి లాభం వారిదే.. అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు! "ఎవరి చేతివాటం వారిదే.. ఎవరి సంపాదన వారిదే" అన్న చందంగా ఇక్కడ వ్యవహారం నడుస్తోంది. ఈ అక్రమ విక్రయాలపై ప్రజలు పౌరసరఫరాల శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, వారు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతు



న్నాయి. అధికారుల అండదండలు ఉన్నాయో లేక వారి అలసత్వమో కానీ, బ్లాక్ మార్కెట్ మాఫియా మాత్రం బరితెగించి వ్యాపారం చేస్తోంది.సామాన్యుల గోడు పట్టేదెవరు?సకాలంలో గ్యాస్ అందక, బయట కొనలేక పేద, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడిపోతున్నారు. సబ్సిడీ సిలిండర్లు పక్కదారి పడుతున్నా పట్టించుకునే నాథుడే లేరని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, మచిలీపట్నంలోని గ్యాస్ ఏజెన్సీలపై ప్రత్యేక నిఘా ఉంచి, ఈ బ్లాక్ మార్కెట్ దందాను నిలువరించాలని సామాన్య

## అగ్నిప్రమాద బాధితులకు లంకిశెట్టి అండ

**అంజమ్మ కుటుంబానికి నిత్యావసరాలు, నగదు పంపిణీ**
**బాధిత కుటుంబాలకు రూ. లక్ష పరిహారం ఇవ్వాలి: లంకిశెట్టి బాలాజీ డిమాండ్**



మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి): కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాది శ్రీ లంకిశెట్టి బాలాజీ మరోసారి నిరూపించుకున్నారు. మచిలీపట్నం నియోజకవర్గం బుద్ధాలపాలెం శివారు గొల్లగూడెంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన దేవనబోయిన అంజమ్మ కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించి, మానవతా దృక్పథంతో చేయూతనిచ్చారు.మార్చి 27న జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అంజమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. పదో తరగతి చదువుతున్న కుమార్తె లావణ్యతో కలిసి నివసిస్తున్న అంజమ్మ, కేవలం కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడటాన్ని చూసి లంకిశెట్టి బాలాజీ చలించిపోయారు. శనివారం ఆయన బాధితురాలికి:బియ్యం మరియు నిత్యావసర వస్తువులువంట సామాగ్రి, దుస్తులురెండు వేల రూపాయల నగదును అందజేశారు.ప్రభుత్వానికి లంకిశెట్టి ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ. 5,000 సహాయం ఏమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్నిప్రమాద బాధితులకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని తక్షణమే రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. పక్కా గృహం: సర్వస్వం కోల్పోయిన అంజమ్మ కుటుంబానికి గృహ నిర్మాణ సంస్థ ద్వారా తక్షణమే ఇంటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.విద్యార్థినికి మద్దతు: పదో తరగతి చదువుతున్న అంజమ్మ కుమార్తె లావణ్య చదువుకు ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈ సేవా కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళీకృష్ణ, కటీరెడ్డి మురళి, ఓంకారం తదితరులు పాల్గొని లంకిశెట్టి బాలాజీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా జరుగుతున్న ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

## మానవ సేవయే మాధవ సేవ : గిరిజన సంక్షేమ శాఖాధికారి ఫణి దూర్జటి

**నాగార్జున హైస్కూల్‌లో 'పరోపకరి' సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**
**25 నిరుపేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ.. ఆదర్శంగా నిలిచిన విద్యార్థులు**







మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి) "చిన్నప్పటి నుండే సేవ చేయాలనే గుణాన్ని అలవరుచుకున్న విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా ఎదుగుతారని" జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ముదిగొండ ఫణి దూర్జటి అన్నారు. స్థానిక నాగార్జున హైస్కూల్‌లో 'పరోపకరి' సోషల్ సర్వీస్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సంస్కారమే అసలైన విద్యఈ సందర్భంగా ఫణి దూర్జటి మాట్లాడుతూ.. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండటమే నిజమైన విద్య అని కొనియాడారు. విద్యార్థులను సేవాపథం వైపు మళ్లించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అటువంటి మంచి కార్యక్రమానికి వేదికగా నిలిచిన నాగార్జున పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.ఆకట్టుకున్న విద్యార్థుల చొరవ..ఈ కార్యక్రమంలో భాగంగా చింతగుంటపాలెం వార్డు సమీపంలో నివసిస్తున్న 25 నిరుపేద కుటుంబాలకు పది రోజులకు సరిపడా:బియ్యంనిత్యావసర వస్తువులువంట నూనె ప్యాకెట్లుతాజా కూరగాయలను అందజేశారు.విశేషం ఏమిటంటే: ఈ సాయానికి కావాల్సిన వస్తువులను మరియు నిధులను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులే స్వయంగా సేకరించి తమ ఉదారతను చాటుకున్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కె. దివ్య నాగాంజని, విద్యా సంస్థ అధినేత వి. సుందరరామ్, ఉపాధ్యాయులు కేశవ, రామకృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు సర్వీస్ క్లబ్ విద్యార్థులు, ఎస్.పి.ఎల్ (SPL) మరియు ఇతర పాఠశాల సిబ్బంది చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "పరోపకారమే పరమార్థం" అని నిరూపించిన నాగార్జున హైస్కూల్ విద్యార్థులపై స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## కిసాన్ కాంగ్రెస్ 90వ ఆవిర్భావ దినోత్సవం

ఘనంగా రైతులకు, మహిళా రైతులకు సన్మానం

అవనిగడ్డ / అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి :



కిసాన్ కాంగ్రెస్ 1936 ఏప్రిల్ 11న ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, దేశానికి వెన్నెముకగా నిలుస్తూ కోట్లాది మందికి అన్నం పెడుతున్న రైతు సోదర, సోదరీమణులను కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు. తరతరాలుగా వ్యవసాయాన్ని నమ్ముకుని, కఠిన శ్రమతో సాగును కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న పలువురు రైతులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తించి గౌరవించారు.కార్యక్రమ ముఖ్యాంశాలు: రైతులే స్ఫూర్తిప్రదాతలు: వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న రైతు ప్రతినిధులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలతో సత్కరించిన కృష్ణాజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఆది.రామ మోహనరావు సేవల గుర్తింపు: ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయకుండా సాగు చేస్తున్న రైతుల పట్టుదలను వక్తలు కొనియాడారు. అండగా కిసాన్ కాంగ్రెస్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి కిసాన్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు.ముఖ్య నేతల వ్యాఖ్యలు:" దేశానికి అన్నం పెట్టే రైతు కళ్లలో ఆనందం చూసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం. తరతరాలుగా ఈ గడ్డను నమ్ముకున్న రైతు సోదరుల కృషిని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యత. వారి సేవలను గుర్తించడమే కిసాన్ కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశ్యం." ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక నేతలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. పూలమాలలు, నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ వాతావరణం లా మారింది.

## సామాన్యుడిలా.. ప్రజల చెంతకు మంత్రి రవీంద్ర

**పల్లెతుమ్మలపాలెంలో కాలినడకన పర్యటన.. సమస్యల ఆరారోడ్డు పక్కన హోటల్‌లో టిఫిన్ చేస్తూ ప్రజలతో ముచ్చటించిన మంత్రి**



మచిలీపట్నం రూరల్ (ప్రజా భూమి ప్రతినిధి): అధికార గర్వం లేని నాయకుడు, ప్రజల మనిషి అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి నిరూ పించుకున్నారు. శనివారం మచిలీపట్నం రూరల్ పరిధిలోని పల్లెతుమ్మలపాలెం గ్రామంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ప్రోటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి, ఒక సామాన్య మనిషిలా రోడ్డు పక్కనే ఉన్న చిన్న టిఫిన్ హోటల్‌లో రోడ్డు ప్రక్కన కూర్చుని అల్పాహారం చేస్తూ ప్రజలతో ముచ్చటించడం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రజల సమస్యలే ప్రాధాన్యంగా..ఈ పర్యటనలో పోలటితిప్ప మాజీ సర్పంచ్ మోకా రాజు, జిల్లా మత్స్యకార సహకార సంఘం ఛైర్మన్ కొక్కిలిగడ్డ నాగ రమేష్‌లతో కలిసి మంత్రి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని డ్రైనేజీ, తాగునీరు మరియు విద్యుత్ సమస్యలను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చిరు వ్యాపారులకు భరోసా:స్థానిక దుకాణదారులతో మాట్లాడిన మంత్రి రవీంద్ర, వారి వ్యాపార స్థితిగతులను ఆరా తీశారు. ఒక కొత్త దుకాణం ఏర్పాటుకు సంబంధించి స్థానికులు కోరగా, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.రోడ్డు పక్కన హోటల్‌లో మంత్రి టిఫిన్ చేస్తూ, అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలతో కలిసి కూర్చుని మాట్లాడటం చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. "మంత్రి పదవిలో ఉండి కూడా మనలాగే హోటల్‌లో కూర్చుని సమస్యలు అడగడం ఆయన గొప్పతనానికి నిదర్శనం" అని స్థానికులు కొనియాడారు. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలను నేరుగా తెలుసుకోవడమే తన లక్ష్యమని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మత్స్యకార సంఘ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకులు రాఘవయ్య మృతికి మంత్రి నివాళి

**పల్లెతుమ్మలపాలెంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం రూరల్ (ప్రజా భూమి ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పల్లెతుమ్మలపాలెం గ్రామ వాస్తవ్యులు ఒడుగు రాఘవయ్య గారి అకాల మరణం పార్టీకి, ఆ గ్రామానికి తీరని లోటని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాఘవయ్య మృతి వార్త తెలిసిన వెంటనే మంత్రి పల్లెతుమ్మలపాలెం చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిరాఘవయ్య పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.రాఘవయ్యకి నివాళులర్పించిన వారిలో పోలటితిప్ప మాజీ సర్పంచ్ మోకా రాజు, జిల్లా మత్స్యకార సహకార సంఘం ఛైర్మన్ కొక్కిలిగడ్డ నాగ రమేష్ మరియు ఇతర స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. సీనియర్ నాయకుని మృతితో పల్లెతుమ్మలపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## వెనీల - తరుణ్‌ల నిశ్చితార్థ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ (ప్రజాభూమి ప్రతినిధి):



నగరంలోని ప్రముఖులు, పల్లెం పెద్దేశ్వరరావు కుమార్తె వెనీల, తరుణ్‌ల నిశ్చితార్థ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి, కాబోయే నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, వధూవరులిద్దరూ నూరేళ్లూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పల్లెం పెద్దేశ్వరరావు కుటుంబ సభ్యులతో ముచ్చటించిన మంత్రి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రముఖుల సమక్షంలో...ఈ వేడుకలో రాజకీయ, వైద్య, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేశారు. పల్లెం పెద్దేశ్వరరావు విచ్చేసిన అతిథులందరికీ సాదర స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు,అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## పేదలకు ఉచిత వైద్య పరీక్షలు ప్రయోజనకరం

**రావెళ్ల ఉదయ్ సేవలు అభినందనీయం**
**ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మండలి వెంకట్రామ్**



అవనిగడ్డ / చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

గ్రామీణ పేదల వైద్య అవసరాలు దృష్టిలో ఉంచుకుని సహృదయంతో ప్రయోజనకరమైన వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఉదయ్ సేవలు అభినందనీయం అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పాగోలు పరిధిలోని మేకావారిపాలెంలో ఆర్.కే. ఫంక్షన్ హాలులో రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వెంకట్రామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ముందుగా టీడీపీ నేత స్వర్గీయ రావెళ్ల కృష్ణ విగ్రహానికి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మండలి వెం కట కృష్ణారావు విగ్రహానికి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ తండ్రి రావెళ్ల కృష్ణ స్మృతిలో గత కొన్నేళ్ళ నుంచి పేద విద్యార్థులకు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, అగ్నిప్రమాద బాధితులకు, పేదల ఆసుపత్రి ఖర్చులకు తమవంతు ఆర్థిక సహకారం అందిస్తున్న ఉదయ్ కుమార్ ఆదర్శనీయులు అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో శ్రీకర, మిడ్ రేడార్ హాస్పిటల్స్ వైద్యులు 459 మందికి గుండె, షుగర్, ఎముకలు, కీళ్ళు, కంటి, శ్వాస సంబంధిత సమస్యలకు వైద్య పరీక్షలు చేసి తగిన సలహాలు, సూచనలు అందచేశారు. రావెళ్ల ఉదయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ ముఖ్య నాయకులు సజ్జా చలపతిరావు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, మాజీ ఎంపీటీసీ తాతా ప్రదీప్, వక్కలగడ్డ సొసైటీ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, టీడీపీ నేతలు మోర్ల శివ, తొట్టెంపూడి మల్లి, పరుచూరి కమలాకరరావు, వాసిరెడ్డి రాకేష్, యార్లగడ్డ శ్రీనివాస్, రావెళ్ల సేవా సమితి ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చడం పరమాత్ముని సేవతో సమానం

**కొల్లు రవీంద్ర,కొనకళ్ళ నారాయణ**
**వలందపాలెంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభోత్సవం**
**వేసవి ఎండల్లో ప్రజలకు బాసటగా నిలవడం అభినందనీయం**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)

వేసవి కాలంలో బాటసారుల, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసే చలివేంద్రాలు ఎంతో పుణ్యప్రదమని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం 3వ డివిజన్ వలందపాలెంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు కలిసి ప్రారంభించారు.ప్రజల కష్టాలు తెలిసిన నాయకులం కొల్లు రవీంద్రఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వలందపాలెం వంటి ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి, ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో తాము ఎప్పుడూ ముందుంటామని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. సామాన్యులకు అండగా చలివేంద్రాలు కొనకళ్ల నారాయణరావుఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రయాణికులు, కార్మికులు మరియు స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల దాహాన్ని తీర్చే క్రతువులో భాగస్వాములైన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.సందడిగా ప్రారంభోత్సవంవలందపాలెం పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో నేతలు స్వయంగా చలివేంద్రం వద్ద ప్రజలకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం పట్ల స్థానిక వలందపాలెం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వైయస్సార్సీపి నాయకులకు బీసీలు అంటే చిన్న చూపుని మరోసారి రుజువైంది..

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ తో పాటు పలు బీసీ సంఘాల వారు పూలే జయంతి సంద ర్భంగా వారి కా ర్యాలయాల్లోనూ ఊరివాడల కాంస్య విగ్రహాలందు ఘనంగా నివాళులు అర్పి స్తుంటే. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ భవానిపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు.గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ది:06-07-23కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంతో పాటు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మాజీ దేవాదాయ శాఖ అప్పటి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాజీ మేయర్ భాగ్యలక్ష్మి 43వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి గారు విగ్రహ ఆవిష్కరణ చేసి ఉన్నారు. ఈరోజు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఏ ఒక్క వైసీపీ నాయకుడు కూడా శుభ్రపరిచి ఒక పూలదండను కూడా వెయ్యని విషయాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు దుప్పల శివాజీ ముదిరాజ్ గుర్తించగా.విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని టీం సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నాయకులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణరావు 43వ డివిజన్ అధ్యక్షులు మోరబోయిన రాంబాబు, నియోజవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తమ్మిన శేఖర్, యువత అధ్యక్షులు రాళ్లపూడి మాధవ, బిసి యువ నాయకులు ఐటిడిపి చైతన్య, నియోజవర్గం మహిళా నాయకురాలు ముర్రి అపర్ణ, నియోజవర్గం యువత నాయకులు సందక వెంకట్రావు బీసీ నాయకులు మైలుపల్లి రాజు తదితరులు విగ్రహాన్ని శుభ్రపరిచి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించడం అయినది.ఈ సందర్భంగా సీనియర్ బీసీ నాయకులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుండి వారి మంత్రులకు ఎమ్మెల్యేలకు బీసీలు అంటే చిన్న చూపు కాబట్టే వారి ప్రభుత్వ కాలంలో ఎంతోమంది బీసీల మీద దాడులు హత్యలే కాకుండా తెనాలి అమృతలూరు లో పదవ తరగతి చదువుతున్న బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్ తనసోదరిని ఏడిపిస్తున్నటువంటి యువకుడిని అడిగినందుకు అంత దారుణంగా హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని అలాగే ఈ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తన హయాంలో ఎడాపెడా పలు విగ్రహాలు ఏర్పాటు చేసి శిలాఫలకాల మీద తన పేరుకు చూపించిన శ్రద్ధ వారికి నివాళులు అర్పించడంలో లేదని విమర్శించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# చిన్నారుల నవ్వుల్లో మంత్రి దుర్గేష్ 'ముద్ర'.. నిడదవోలులో మనసును హత్తుకున్న దృశ్యం!

- ప్రోటోకాల్ పక్కనపెట్టి.. విద్యార్థుల కోరిక మేరకు తెల్లకాగితం పై మంత్రి దుర్గేష్ ఆటోగ్రాఫ్!
- స్కూల్ పిల్లల విజ్ఞప్తి.. కారు దిగి వచ్చి సంతకమిచ్చిన మంత్రి దుర్గేష్
- పరీక్షల టెన్షన్ మాయం.. మంత్రి సంతకంతో చిన్నారుల ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిత్యం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు, ప్రజా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అంటూ బిజీ షెడ్యూల్స్.. ఇవేవీ ఆ చిన్నారుల అమాయకపు కోరిక ముందు నిలవలేకపోయాయి. నిడదవోలు పర్యటనలో తీరిక లేకుండా గడుపుతున్న పర్యాటక మంత్రి వర్యులు కందుల దుర్గేష్ పర్యటనలో ఒక అరుదైన, అందమైన సంఘటన చోటుచేసుకుంది.

**అమాయకత్వానికి అండగా నిలిచిన 'ఆటోగ్రాఫ్'**

వార్షిక పరీక్షల టెన్షన్‌తో ప్యాడ్లు పట్టుకుని స్కూలుకు వెళ్తున్న విద్యార్థులకు మంత్రి దుర్గేష్ కాన్వాయ్ ఎదురైంది. తమ అభిమాన నేతను చూడగానే ఆ చిన్నారులు మురిసిపోయారు. "సార్.. మీ ఆటోగ్రాఫ్ కావాలి!" అంటూ వారు అడిగిన తీరుకు మంత్రి దుర్గేష్ కరిగిపోయారు. ఏమాత్రం తటపటాయించకుండా



ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి కారు దిగి వచ్చి వారి వద్ద ఉన్న ఎగ్జామ్ ప్యాడ్‌లపై ఉన్న తెల్ల కాగితాలపై మంత్రి దుర్గేష్ గారు సంతకం చేశారు. అనంతరం వారితో మంత్రి దుర్గేష్ ఫోటోలు దిగారు.

**కేవలం సంతకం కాదు.. ఒక భరోసా**

మంత్రి దుర్గేష్ కేవలం ఆటోగ్రాఫ్ ఇచ్చి వదిలేయలేదు. ఆ తెల్లకాగితం మీద "ఆల్ ది బెస్ట్" అని రాసి, పరీక్షలు బాగా రాయాలని వారిని వెన్నుతట్టి దీవించారు. ఒక బాధ్యతాయుతమైన నాయకుడు చిన్నారుల విజ్ఞప్తికి స్పందించిన తీరు స్థానికులను అబ్బురపరిచింది. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమే కానీ, ఇలాంటి చిన్న చిన్న క్షణాలే నాయకుడిలోని మనిషిని ఆవిష్కరిస్తాయి. పరీక్షల వేళ చిన్నారుల ముఖాల్లో విరిసిన ఆ ఆనందం, మంత్రి దుర్గేష్ ఆత్మీయతకు నిదర్శనంగా నిలిచింది.

# విద్యుత్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

## చాలీచాలని జీతంతో ఆర్థిక ఇబ్బందులంటూ సెల్ఫీ వీడియో.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

చాలీచాలని జీతం, ఆర్థిక ఇబ్బందులతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో విద్యుత్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. అమలాపురంకు చెందిన బండారు ప్రశాంత్ (30) రావులపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. శనివారం కొత్తపేట మండలం వాడపాలెం సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. దీనికి ముందుగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెల్ఫీ వీడియో తీసుకుని పురుగుల మందు తాగాడు. వీడియో చూసి ఘటనా స్థలానికి చేరుకున్న, తోటి సిబ్బంది అతన్ని రావులపాలెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తన సమస్యపై దృష్టి సారించి న్యాయం చేయాలని అతను సెల్ఫీ వీడియోలో కోరాడు. విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేయాలని, చాలీచాలని జీతంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తన చావుతో అయినా మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



**ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

చాలీచాలని జీతంతో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఈ సందర్భంగా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నాయకులు కోరారు. ప్రశాంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకున్న తోటి సిబ్బంది. సంఘ నాయకులు అతని ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయం చేస్తుందనేకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తన చావుతో అయినా మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలి**

చాలీచాలని జీతంతో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఈ సందర్భంగా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ నాయకులు కోరారు. ప్రశాంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి చేరుకున్న తోటి సిబ్బంది. సంఘ నాయకులు అతని ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని, ఉద్యోగులు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని సూచించారు.

# గొల్లపాలెంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో శివాలయం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మేడిశెట్టి శ్రీరాముని మాస్టారు ఆధ్వర్యంలో 198వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చరిత్రను కార్యక్రమానికి హాజరైన వక్తలు చక్కగా వివరించారు .ఈ కార్యక్రమానికి దేవు సదానందం మాస్టారు ,బిజెపి కాజులూరు మండల



అధ్యక్షులు బిజెపి మండల పుణ్యమంతుల శివాజీ , కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, పలువురు పెద్దలు సరస్వతి,కోకా హరి, అబ్బులు ,అబ్బులు వెలగా శివ ,మేడిశెట్టి రాంబాబు గ్రామస్తులు పాల్గొన్నారు తొలుత శ్రీరాముని మాస్టారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందన సమర్పణతో డాక్టర్ వీరభద్ర రావు ముగింపు ఉపన్యాసంతో కార్యక్రమం ముగిసింది.

# ఇందుపల్లి యువకుడికి ఎంఏ తెలుగు పట్టా..

## నాట్య రంగంలో కృషికి నన్నయ విశ్వవిద్యాలయం సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయుల అకాడమీ వ్యవస్థాపకుడు నాగిరెడ్డి దుర్గాప్రసాద్‌కు విశిష్ట గౌరవం లభించింది. ఆయనకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు పట్టా ప్రదానం చేయబడిందని నాగిరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల్లో భరతనాట్యం ప్రదర్శనలు నిర్వహిస్తూ కళను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఈ గౌరవం



తనకు మాత్రమే కాకుండా తన గ్రామానికి, తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ చెందినదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తానని తెలిపారు. ఈ వార్త తెలిసిన వెంటనే ఇందుపల్లి గ్రామ ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా అభినందించారు. గ్రామానికి ఇది గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి ఎంఏ తెలుగు పట్టాను సాధించడం ద్వారా నాగిరెడ్డి దుర్గాప్రసాద్ యువతకు ఆదర్శంగా నిలిచారని స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

# విద్యా జ్యోతి వెలిగించిన మహాత్మా జ్యోతి రావు పూలే

- టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ..!
- మహిళల గౌరవానికి బాల్యం నుంచే విలువల బోధన అవసరం : జిల్లా అదనపు న్యాయమూర్తి జి.అర్చన..
- ఘనంగా 199వ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడి..

ప్రజాభూమి ప్రతినిధి-చంద్రగిరి

మానవ సమాజాన్ని సంస్కరణల వైపు నడిపించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో శనివారం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ పురోగతికి సామాజిక సంస్కరణలు అవసరమని గ్రహించిన జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్య, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, స్వయం నియంత్రణ వంటి విలువలను పెంపొందించే దిశగా కృషి చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి విద్యనే ప్రధాన మార్గంగా భావించి, తన సతీమణి నుంచే విద్యా ప్రబోధాన్ని ప్రారంభించారని వివరించారు. ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధి ఉంటే వైరుధ్యాలు తగ్గుతాయని ఆయన చైతన్యం కల్పించారన్నారు. "గులాంగిరి" వంటి రచనల ద్వారా సామాజిక స్వేచ్ఛకు బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. మహిళల్లో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన కృషి విశేషమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన అదనపు జిల్లా జడ్జి జి. అర్చన మాట్లాడుతూ విద్యా జ్యోతి వెలిగించిన



మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో మహిళల పట్ల గౌరవ భావం పెంపొందించడానికి బాల్యం నుంచే సరైన విలువలను బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఏపీ సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు కె.వి. కృష్ణయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వివక్షను తొలగించడానికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి కుటుంబంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మహతి కళాక్షేత్రంలో శ్రీవారి చిత్రపటానికి పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. టిటిడి ఉద్యోగులు జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డులతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో (సంక్షేమం) ఏ. ఆనందరాజు, డా. ఎన్. భీమన్న, మెడికల్ ఆఫీసర్ కుసుమ కుమారి తదితరులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలకు నలుగురు గొల్లపాలెం హై స్కూల్ విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురువిద్యార్థులు జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈమేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలా మణి తెలిపారు. నవంబర్ 22 నుండి 24 వరకు పులివెందుల లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలలో జె జయకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీ లో ఈ నెల 16 నుండి 22 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఎంపిక అయ్యారని, నవంబర్ 29 నుండి డిసెంబర్ 1 వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన అండర్ 14 బేస్ బాల్ స్టేట్ మీట్ లో కె.లోకేశ్వరి దీపిక, డి.



సంగీత, డి.ఆదర్శ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఢిల్లీ ఈ నెల 16 నుండి 22 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని అని కోచ్ పాఠశాల పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు. ఎంపిక అయిన క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు చందాల ఆదినారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ చందాల ఆదినారాయణ, రిటైర్డ్ బి సి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ సనపల ధనరాజు అందజేసా రు. జాతీయ స్థాయి లో కూడా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలి అని గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివో శ్రీ జె.రాంబాబు ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్,గ్రామ టీడీపీ అధ్యక్షులు నక్క శ్రీను, అంగర శ్రీను, చందాల మల్లి బాబు పాఠశాల ఉపాధ్యాయులు పీడీ ఇమ్మనెల్ రాజ్, ప్రసాద్, గంగరాజు, దుర్గా రత్నం పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్లో న్యూ అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా హ్యాపీ క్లబ్, ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా ప్రిన్సిపల్ జగదీష్, ముఖ్యఅతిథిగా రీజనల్ ఇంచార్జ్ ఎం వి ఎల్ నరేష్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణగా తల్లిదండ్రులు పట్ల గురువుల పట్ల గౌరవం కలిగి ఉండి ఉన్నత పౌరులుగా ఉండాలని తమ ప్రసంగంలో తెలియజేశారు. ఎంవి ఎల్ నరేష్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు చదువుల్లో రాణించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సభకు హాజరైన తల్లిదండ్రులను గౌరవంతో విద్యార్థులు పాద పూజ చేసి వారి ఆశీస్సులు అందుకు న్నారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేంద్ర, సి ఇంచార్జ్ మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి రాజేశ్వరి పాటుగా ఉపాధ్యాయులందరూ, ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుత్తుల వారి వివాహ వేడుకల్లో పెళ్లికూతురుని ఆశీర్వదించిన మాజీ ఎంపీ చింత అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఉప్పలగుప్తం మండలం వాడపర్రులో జరిగిన గుత్తుల వారి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో చప్పడి దుర్గారావు. గుత్తుల బోసు గెడ్డం సురేష్ బాబు. సత్యం కాపు అంబికా శ్రీను. యనమదల పాలంరాజు. జొన్నాడ చిన్ని .పండు బాలకృష్ణ బి సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ జేఏసీ 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



ఏలూరు

స్థానిక వన్ టౌన్ వై ఎం హెచ్ ఎ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీసీ కులాల జేఏసీ 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షులు కేసిన శంకర్ రావు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంట పద్మశ్రీ ప్రసాద్ , ఏపీఎస్ఆర్టీసీ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా ఛైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ మంత్రి మారడాని రంగారావు,ఆంధ్రప్రదేశ్ బీసీ జేఏసీ అధ్యక్షులు లంక వెంకటేశ్వరరావు,ఎ ఎం సి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి,ఏలూరు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆర్నెపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదాం

-డాక్టర్ పినిపే శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని,నేడు అమలాపురం నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అమలాపురం గోకులే సెంటర్ పార్కు వద్ద ఉన్న పూలే విగ్రహానికి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం లో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి చిరస్మరణీ యమని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగు ణంగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతా అనురాధ ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయేల్ ,కుడుపూడి సూర్యనారాయణరావు ,రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాస రావు ,వంటెద్దు వెంకన్నాయుడు, ఎస్ ఇ సి కుడుపూడి భరత్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర,మాజీ మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్యనగేంద్ర మణి ,మరియు రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల,నాయకులు,కార్యకర్తలు,అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే..

-ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అణగారిన వర్గాల విద్యా సాధికారత, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శనివారం అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. అణగారిన శూద్రులందరికి విద్యావకా శాలు కల్పించి అగ్రవర్గాల ఆధిపత్యాన్ని సవాల్ చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాల కనుగునంగా అణగారిన వర్గాలు సామర స్యంతో విద్యావంతులై ఆయనకు నిజమైన నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి డి పి కార్యకర్తలు కూటమి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆనాడు కుల మత మూఢనమ్మకాల విశ్వాసాలపై ప్రజలకు అవగాహన కల్పించిన గొప్ప సంఘసంస్కర్త ఆశాజ్యోతి స్వర్గీయ బిఆర్ అంబేద్కర్ కు గురువు మహాత్మా జ్యోతిరావు పూలే. జయంతి సందర్భంగా శనివారం విఆర్ పురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ, టీడీపీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం. 10 గంటల కు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి నాయకులు. ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు సీనియర్ నాయకులు సమక్షంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. హాజరైన నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, మండల ప్రధాన కార్యదర్శి పాలెం రామారావు, బిజెపి అధ్యక్షులు రాంబాబు, జనసేన అధ్యక్షులు మొలకాల సాయి, బీరక సూర్య ప్రకాష్, బుర్ర ఆదినారాయణ, ముత్యాల చంద్రశేఖ,,బాగుల అంజన్ రావు, ప్రమీల, ముత్యాల మల్లికార్జునరావు, పట్టి సత్యనారాయణ, సూరిబాబు, అప్పాజీ, గౌతమ్, రాము, తదితరులు పాల్గొన్నారు.